


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 27-09-2019 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 16 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

- అటవీ, పర్యావరణ శాఖలతో సమీక్ష
- సీఎం జగన్ ఆదేశాలు



అమరావతి : కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణకై... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ, పర్యావరణ శాఖలపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని తన కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో రాష్ట్రంలో అడవుల పెంపకం, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలపై సీఎం జగన్ సమగ్రంగా చర్చించారు. ఈ

తరువాయి 2లో..

## బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు

**గిరిజనులకిచ్చిన హామీ నిలబెట్టుకున్న సీఎం .. మొత్తం 5 జీవోల జారీ**

అమరావతి: విశాఖ ఏజెన్సీలో చంద్రబాబు ప్రభుత్వం 30 ఏళ్ల పాటు లీజుకిచ్చిన బాక్సైట్ తవ్వకాల అనుమతిని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాక్సైట్ మైనింగ్ లీజు రద్దుకు సంబంధించిన ఫైల్‌పై గత గురువారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేయగా, తాజాగా అనుమతులను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాక్సైట్ తవ్వకాలు జరపబోమని.. గతంలో టీడీపీ సర్కార్ ఇచ్చిన మైనింగ్ లీజును రద్దు చేస్తామని విపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పుడు బాక్సైట్ లీజును రద్దు చేశారు. అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్, జెర్రెల బ్లాక్ 1, 2, 3, గాలికొండ, చిత్తమగొండి, రక్తికొండ, చింతపల్లి రిజర్వ్ ఫారెస్ట్ గ్రామాల్లో బాక్సైట్ అనుమతులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసింది. గతంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా గిరిజనుల పోరాటానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మద్దతు ఇచ్చారు. రెండేళ్ల కిందటే

తరువాయి 2లో..

# విశాఖలో 'ఉదయ్'ంచిన

# డబుల్ డెక్కర్ రైలు

- వారానికి ఐదు రోజులు మాత్రమే
- 9 ఏసీ బోగీలు.. ధర రూ. 525/-
- ప్రతీ కోచ్‌లో ఆరు డిస్ ప్లే మానిటర్లు
- ప్రయాణికుల భధ్రత, సమయపాలనపై అధిక ప్రాధాన్యత
- పచ్చజెండా ఊపిన రైల్వే సహాయ మంత్రి సురేష్ చన్నబసప్ప అంగడి



విశాఖపట్నం: ఉదయ్ డబుల్ డెక్కర్ రైలు పట్టాలెక్కింది. విశాఖ నుంచి విజయవాడకు నడిచే డబుల్ డెక్కర్ ఏసీ రైలును.. రైల్వే సహాయ మంత్రి సురేష్ చన్నబసప్ప అంగడి అధికారికంగా గురువారం ప్రారంభించారు. ఉదయం 11.30 గంటలకు విశాఖ రైల్వేస్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై రైలుకు పచ్చజెండా ఊపి ఆరంభించారు. గురువారం ఒక రోజు స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌గా ఇది నడుస్తుంది. శుక్రవారం నుంచి రెగ్యులర్ రైలుగా వారానికి ఐదురోజులు (ఆది, గురువారం తప్ప) పరుగులు తీయనుంది. ఎన్నో ప్రత్యేకతలతో ప్రారంభమైన ఉదయ్ రైలుకు విశాఖ నుంచి విజయవాడకు టిక్కెట్ ధర 525 రూపాయలుగా నిర్ణయించారు.

పూర్తిగా 9 ఏసీ బోగీలతో నడిచే ఈ ఉదయ్ డబుల్ డెక్కర్ రైలు విశాఖ నుంచి అయిదున్నర గంటల్లో విజయవాడ చేరుకుంటుంది. 22701/22702 ట్రైన్ నంబర్‌గా విశాఖ నుంచి విజయవాడకు వారానికి 5 రోజుల పాటు ఈ రైలు నడుస్తుంది. అన్ని కోచ్‌లలో డిస్క్ బ్రేక్‌లతో పాటు ఫెయిల్యూర్ ఇండికేషన్ బ్రేకింగ్ సిస్టమ్ ఏర్పాటు ఉంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్ తరహాలో అత్యాధునిక సౌకర్యాలతో సీటింగ్ ఏర్పాటుతో పాటు ప్రయాణ వేగం, తదుపరి స్టేషన్ వివరాలు తెలిపేందుకు ప్రతీ కోచ్‌లో ఆరు డిస్ ప్లే మానిటర్లు ఏర్పాటు సదుపాయం ఉంటుంది. కోచ్‌ల్లో ఆటోమేటిక్ టీ, కాఫీ వెండింగ్ మిషన్లు అందుబాటులో ఉంటాయి. ప్రతి మూడో కోచ్ తర్వాత పాంట్రీ, డైనింగ్ సౌకర్యాలు ఉంటాయి. ఇక చిన్న పొగ వచ్చినా వెంటన సమాచారం అందేలా కోచ్‌లలో వెస్ డా యంత్రాల అమరిక ఉంటుంది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సురేష్ అంగడి మాట్లాడుతూ... ప్రయాణికుల భధ్రత, రైళ్ల సమయపాలనపై అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు

తరువాయి 2లో..



### డబుల్‌డెక్కర్ రైలు యంపీ ఎంవివి కృషిఫలితం

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ శ్రమకు ఫలితం దక్కింది. ఉదయ్ డబుల్ డెక్కర్ విశాఖకు రప్పించి ఎంవీవీ తొలి విజయం సాధించారు. విశాఖ-విజయవాడ మధ్య నానాటికీ పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ఉదయ్ డబుల్ డెక్కర్ రైలు అవసరం ఉందని పట్టుబట్టి మరీ సాధించారు. రైల్వే శాఖ మంత్రి సురేష్ చెన్నబసప్పను కలిసి డబుల్ డెక్కర్ రైలు ఆవశ్యకతను వివరించారు. సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి డబుల్ డెక్కర్ రైలు నడపడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉదయ్ గురువారం పట్టాలెక్కింది.

## అవగాహన పెంచుకోవడానికే సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్

- రోజుకి వంద మందికి శిక్షణ
- ట్రైనింగ్ లేకుంటే ఎల్‌ఎల్‌ఆర్ ఇవ్వొద్దు
- రవాణ శాఖ మంత్రి పేర్ని నాని



విజయవాడ : రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అందరూ అవగాహన పెంచుకోవాలని రవాణ శాఖ మంత్రి పేర్ని నాని అన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం ఆయన విజయవాడలో రవాణ శాఖ, హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రవాణా శాఖ కమిషనర్ సీతారామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ... సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో ప్రతి రోజు సురక్షిత ప్రయాణం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. రోజుకి వంద మందికి శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ క్లాసులన్ని ఉచితంగా

తరువాయి 2లో..

## ఖర్చు తగ్గించి పోలవరం నిర్మిస్తే ఓకే..

- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తుంది
- కేంద్రం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది
- బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు



విశాఖపట్నం : పోలవరం ప్రాజెక్టులో చేపట్టిన రివర్స్ టెండరింగ్‌లో రూ. 200 కోట్లు ఆదా అయిందంటే ఆహ్వానించదగ్గ పరిణామమేనని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఖర్చు తగ్గించి పోలవరం నిర్మిస్తామంటే కేంద్రానికి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వంద రోజుల పాలనలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. కార్పోరేట్‌లో పన్ను తగ్గింపుతో పెట్టుబడులు వస్తాయని తెలిపారు.

పెట్టుబడులు రావటం వల్ల యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విశాఖ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహాయం అందిస్తుందని అన్నారు. భారత ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలను ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రపంచమంతా భారతదేశాన్ని విశ్వశక్తిగా.. ప్రధాని నరేంద్రమోదీని విశ్వనాయకుడిగా గుర్తిస్తోందని అన్నారు.

టీడీపీ సొంత తప్పిదాల వల్లే ఓటమి మూటగట్టుకుందని అన్నారు. పీపీఏల్లో అవినీతి లేదని తాము చెప్పటం లేదని, సూచన మాత్రమే చేశామని తెలిపారు.

### పార్టీలోకి వచ్చినంత మాత్రన కేసులు మాఫీ కావు

బీజేపీ అవినీతికి ఎప్పుడూ వ్యతిరేకమేనని, తమ పార్టీలోకి వచ్చినంత మాత్రాన వారి కేసులు మాఫీ కావని జీవీఎల్ నరసింహారావ్ స్పష్టం చేశారు. టీడీపీనుంచి వచ్చిన వాళ్లు బీజేపీ భావజాలంతోనే పని చెయ్యాలని తెలిపారు. వారి కేసులకు సంబంధించి వారే సమాధానం చెప్పుకోవాలని అన్నారు.



## సీఎం జగన్‌పై బురదజల్లొద్దు

తాడేపల్లి: అవినీతిరహిత పరిపాలన అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పని చేస్తున్నారని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు అన్నారు. రాష్ట్రాన్ని 14 ఏళ్లు పరిపాలించిన చంద్రబాబు మాత్రం ప్రతిక్షణం సీఎం వైఎస్ జగన్ మీద బురద చల్లాలని ప్రయత్నం చేస్తున్నారని, ఒకవైపు చంద్రబాబు విషం కక్కుతుండగా.. మరోవైపు ఎల్లో మీడియా దానికి వంతపాడుతోందని మండిపడ్డారు.

తరువాయి 2లో..




## అర్హత గల ప్రతి రైతుకూ రైతు భరోసా అందాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదేశాలు**



విశాఖపట్నం: జిల్లాలో అర్హత గల ప్రతి సాగు రైతుకు వైఎస్ఆర్ రైతు భరోసా అందేలా చూడాలని జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లాలోని ఆర్ డి వో లు, తాసిల్దార్ లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిజనిర్ధారణ క్షుణ్ణంగా చేయాలన్నారు. అక్టోబర్ 15న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రారంభిస్తారని, రాష్ట్రంలో 50 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. సన్న, చిన్న కారు సాగు రైతుకు రూ.12, 500 అందజేస్తారని తెలిపారు.ఈ పథకం పట్ల అందరికీ పూర్తి అవగాహన కలిగే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ పథకం మూలంగా భూమి యజమానికి ఎటువంటి హాని ఉండదని, పంట రుణాల పై, భూమి యజమాని రుణాలపై కూడా ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత గల కార్యక్రమం గనుక లబ్దిదారుల



తరువాయి 2లో..

# పిఎంఎ సభ్యుల ప్రమాణ స్వీకారం

రోలుగుంటః రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల పేరెంట్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం పాఠశాల పేరెంట్స్ మోనటరింగ్ కమిటీ చైర్మన్ గొల్లు రాజబాబు, వైస్ చైర్మన్ నాగమణి, కమిటీ సభ్యులు పాల్గన్నారు.

# ఎట్టకేలకు ఎన్నికలు

యలమంచిలి రూరల్ః యలమంచిలి పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి.

వాయిదాలు పడుతూ వస్తున్న ఈ పాఠశాలలో ఎన్నికలను చివరకు ఏకగ్రీవం చేశారు. కమిటీ చైర్మన్‌గా తంగేటి నర్సింగరావు ఎన్నికయ్యారు.

డైరెక్టర్లుగా మరో 14 మందిని ఎన్నుకున్నారు. పెద్దలు పిట్టా శ్రీను, బెజవాడ నాగేశ్వరరావు, మడగల సత్యనారాయణ, దూది నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు వ్యవహరించారు.

కొత్త కమిటీతో ఆయన పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. యలమంచిలి బాలికోన్నత పాఠశాలకు ఎన్నికలు నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారి మూర్తి తెలిపారు.

# నాలుగు పాఠశాలల్లో ముగిసిన పిఎంసి ఎన్నికలు

కోటవురట్లః మండలంలోని నాలుగు పాఠశాలల్లో పేరెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 23న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పిఎంసి ఎన్నిక జరుగగా, వివాదాల కారణంగా కొన్ని పాఠశాలల్లో ఎన్నికను వాయిదా వేశారు. మండలంలోని 45 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించగా 40 పాఠశాలల్లో పూర్తయ్యాయి. వివాదాల వల్ల రాట్నాలపాలెం-2, పి.గొట్టువాడ, కోటవురట్ల స్పెషల్, లింగాపురం, జల్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలల్లో ఎన్నిక ప్రక్రియను నిలిపివేశారు. తిరిగి వీటికి గురువారం ఎన్నిక నిర్వహించగా జల్లూరు మెయిన్ ప్రాథమిక మినహా మిగతా వాటిలో ఎన్నిక ప్రక్రియ పూర్తయినట్లు ఎంఇఒ డివిడి.ప్రసాద్ తెలిపారు. కోరం తక్కువగా ఉన్నందున జల్లూరులో ఎన్నికను నిలిపివేశామని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన విద్యా కమిటీ చైర్మన్లు



నాతవరంః ఇటీవల జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నాతవరం జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్ పాలుపర్తి శ్రీనివాస్, ఎంపీపీ పాఠశాల చైర్మన్ కర్రి రమణలు గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా వీరిని ఎమ్మెల్యే గణేష్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు చేరిన ఎస్ఎస్‌సి సర్టిఫికేట్లు

కోటవురట్లః పదో తరగతి పాస్ సర్టిఫికేట్లు ఆయా పాఠశాలలకు వచ్చినట్లు మండల విద్యాశాఖా అధికారి డివిడి.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మార్చి, జూన్ 2019లో పదో తరగతి పరీక్షలు రాసి పాసైన విద్యార్ధుల ప్రధానోపాధ్యాయులకు చేరినట్లు తెలిపారు. విద్యార్ధులు పాఠశాలలకు వెళ్లి సర్టి ఫికేట్లు పొందవచ్చునని తెలిపారు.

# జి.జె.పురంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపిడీవో



జి.జగన్నాథపురంలో శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో దుర్గా శ్యామ్ సుందర్

చోడవరం: మండలంలోని జి.జగన్నాథపురం లోని పారిశుద్ధ్య పనులను ఎం.పి.డి.వో దుర్గా శ్యామ్ సుందర్ పరిశీలించారు. గ్రామ కార్యదర్శి పట్నాయక్ ఆధ్వర్యంలో పెద్దయెత్తున పారిశుద్ధ్య పనులను గురువారం చేపట్టారు. కాలువలలో పూడుకుపోయిన చెత్తను తొలగించారు. పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఇళ్లలోని తడిపొడి చెత్తను వేరువేరుగా వేయా లని, అలాగే వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధులు, జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానికు లకు ఎంపిడివో సూచించారు. అలాగే దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నుంచి రక్షణకు దోమ తెరలు, కోయిల్స్ వాడాలని సూచించారు.

# నవజాత శిశువు బాగోగులపై అందరూ దృష్టి సారించాలి

## సెక్టర్ మీటింగ్‌లో అంగన్వాడీలకు ప్రత్యేక శిక్షణ



నర్సీపట్నం /చింతపల్లి : నవజాత శిశువుల ఆరోగ్యంపై అంగన్వాడీ కార్యకర్తలు బాలిం తలకు అవగాహన కల్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ సెక్టర్ మీటింగ్ లో తెలియ జేశారు. పోషకాహర మాసో త్సవాల్లో భాగంగా ఐ యల్ ఏ ట్రైనింగ్ పై చర్చిం చారు. విశాఖ ఏజెన్సీ లోని మారు మూల గ్రామాల్లో సైతం అవ గాహన కలిగి ఉండాలి అనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత కొద్ది రోజులుగా పోషకాహార మాసో త్సవాలు నిర్వహణలో భాగంగా ప్రాధాన్యత పైనే కార్య క్రమాలు ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగానే అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓలు, సూప ర్వైజర్లు జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు వివిధ షెక్టారుల్లో తెలిపారు.

# పంపా రిజర్వాయర్‌లో 102 అడుగులకు చేరిన నీరు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరంలో రెండు రోజులుగా కురు స్తున్న వర్షంతో అన్నవరం ప్రధాన వీధులు, రోడ్లు జలమయ మయ్యాయి. అదేవిధంగా పంపా పరీవాహక ప్రాంతాల్లో కురిసిన వర్షంతో పంపా రిసర్వాయర్ లో భారీగా వరదనీరు చేరడంతో ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు మూడవ నెంబర్ గేట్ ను సుమారు 10 సెం.మీ మేర పైకి ఎత్తి సముద్రంలోకి నీరు విడుదల చేసారు.

ప్రస్తుతం పంపా రిజర్వాయర్ లో నీరు102 అడుగుల వద్ద నీటి మట్టం స్థిరంగా ఉండి పంపాలోకి నీరు అధికంగా వస్తుండటంతో సిబ్బంది అప్రమత్తమై గేట్లను మరింత పైకి ఎత్తి నీరు దిగువకు విడుదల చేయడం జరుగు తుందని, దిగువ ప్రాంతవాసులైన పి.అగ్రహారం, పైడికొండ, కోదాడ క్రిష్ణాపురం రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ దాడిశెట్టి రాజా ఒక ప్రకటనలో కోరారు.

# 30 నుండి తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలు



అనకాపల్లి : ఈనెల 30 నుండి వచ్చే నెల 7 వరకు కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గవరపాలెం శతకం పట్టు వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి జయవీర్‌లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. స్థానిక భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 30, అక్టోబర్ 2, 4, 6, 7 తేదీలలో గౌరీ సేవాసంఘం అనకాపల్లి వారి ప్రోత్సాహంతో కర్రి సన్యాశినాయుడు కుమారుడు శివ శాశ్వత ఆర్ధిక సహాయంతో మళ్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఈ నాట కోత్సవాలు జరుగుతాయన్నారు. 30న గుంటూరు తాడేపల్లికి చెందిన ఇంటింటి భాగోతం నాటకం ప్రదర్శించడం జరుగు తుందన్నారు. 2న హైదరాబాద్‌కు చెందిన అందిన ఆకాశం, కెరటాలు, 4న విజయవాడకు చెందిన గుర్తితెలియని శవం, ఆకలితో సరదగా, నాటికలు 6న దెయ్యం, అమ్మకోముద్దు, 7న విజయవాడకు చెందిన ఆదిగురువు అమ్మ నాటకం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ప్రతీ రోజు సాయంత్రం ఆరున్నర గంటల నుండి తొమ్మిదిన్నర గంటల వరకు నాటికల ప్రదర్శన జరుగు తుందన్నారు. ప్రవేశం ఉచితమన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఈ నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విరాళ దాత ఎస్ఎల్‌జిటి సన్యాశినాయుడు, మాజీ ఎంపిపి కొణతాల బాబూరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొణతాల మురళీ కృష్ణ, కెఎం నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, దాడి కృష్ణ, కాండ్రేగుల నాయుడు, కెఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర తిరుగుడు వీఆర్వోకు తహశీల్దార్ గుణపాఠం



అనకాపల్లి : అనకాపల్లి మండల తహసీల్దార్ ప్రసాద్‌రావు ఎంత నిక్కచ్చిగా ఉన్నా వీఆర్వోలు నిక్కచ్చిగా లేకపోవడంతో ఆయనకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎందుకంటే అవగాహన లేని వీఆర్వోలు కార్యాలయంలో ఎక్కువగా ఉండడంతో ఫిర్యాదు దారులు తహశీల్దార్ ను ఆశ్రయించక తప్పడం లేదు. అయితే ఇన్ని రోజులు ఈ విషయం బయటకు రాలేదు. కానీ గురువారం సాయంత్రం ఒక విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. చింతా ఓం శివ అనే వ్యక్తి సొంత భూమిని దేవస్థానం భూమిగా పరిగణించి 22 ఏలో చేర్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు అర్జీ చేసుకోవడంతో అన్ని విధాలా విచారించి ఫిర్యాదు వాస్తవం అయితే భూమి అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన తహసీల్దార్ కార్యాలయంలో తిరిగి అర్జీ చేసుకోగా పని ముందుకు కదలలేదు. గురువారం సాయంత్రం కార్యాలయంలో ఓం శివ, వీఆర్వో వర ప్రసాద్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అనంతరం వీఆర్వో బాధితులు తహసీల్దార్ ను సంప్రదించడంతో ఆయన వీఆర్వోను పిలిచి మందలించారు. ఎందుకు ఫైల్ ముందుకు సాగడం లేదని ప్రశ్నించగా వీఆర్వో సరైన సమాధానం ఇవ్వకపోవడంతో తహసీల్దార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వెంటనే ఓం శివ విషయంలో న్యాయం చేయాలని ఆదేశించారు.

# తహశీల్దార్‌గా కనకరావు

రావికమతంః మండలంలో ఇళ్ల స్థలాలకు సంబంధించి అర్హుల జాబితాను ఈ నెలాఖరులోగా ప్రకటిస్తామని రావికమతం తహశీల్దార్ కనకరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 24 పంచాయతీల్లో ఇళ్ల స్థలాల కోసం 3800 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అర్హత గల ప్రతి రైతుకూ రైతు భరోసా అందాలి

గుర్తింపులో ప్రజా ప్రతినిధులను సమన్వయ పరచుకుంటూ అర్హులైన పట్టాదారు లకు పంట సాగు హక్కు పత్రం గల వారందరికీ ఈ పథకం లో లబ్ధి చేకూరాలన్నారు. దీనికి సంబంధించిన నిర్ణీత ప్రొఫార్మా ల్లో లబ్ధిదారుల జాబితాను 28వ తేదీ నాటి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 15 న పథకం ప్రారంభం అవుతుంది కాబట్టి 11వ తేదీ నాటికే పనులన్నీ పూర్తి కావాలన్నారు. రైతు భరోసా దరఖాస్తుపై సాగు రైతు, భూమి యజమాని సంతకం చేయవలసి ఉంటుంది అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ హక్కు చట్టం (ఆర్ ఓ ఎఫ్ ఆర్) పట్టా ద్వారా సాగు చేసుకుంటున్న వారికి, దేవాదాయ, ఇనాం భూములు సాగు రైతులకు కూడా ఇది వర్తిస్తుంది అన్నారు. అయితే ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మాత్రం వర్తించదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్, జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన, జెసి-2 ఎన్‌వి సూర్యకళ, డిఆర్‌వో ఎం. శ్రీదేవి, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బి.మోహన్ రావు, అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులు డిఆర్డిఎ పిడి వి. విశ్వేశ్వరరావు, డ్వామా పీడీ సందీప్, ఎస్ డి సి లు, రంగయ్య అనిత, శ్రీనివాసమూర్తి, ఆర్డీవో పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ..పరిశ్రమల కాలుష్యాన్ని తొలగించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. లక్ష టన్నుల వ్యర్థాలు ఫార్మా కంపెనీ నుంచి వస్తే అందులో సుమారు 30 శాతం మాత్రమే శుద్ధిచేస్తున్నారు. మిగతా 70 శాతం వాతావరణంలోకి వదిలేస్తున్నారన్న సమాచారం అందింది. హేచరీ జోన్‌గా ప్రకటించిన ప్రాంతాల్లో గతంలో ఫార్మా కంపెనీలకు అనుమతి ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హేచరీ జోన్‌గా ప్రకటించిన తర్వాత ఆ ప్రాంతాల్లో ఫార్మా కంపెనీలకు ఎలా అనుమతి ఇచ్చారో అర్థంకావడం లేదు. పరిశ్రమలు ఏమైనా వస్తున్నాయంటే రెడ్ కార్పెట్ వేస్తాం కాని, వాటినుంచి ఎలాంటి కాలుష్యం వస్తుందనే దానిపై మనం ఆలోచించం. వాతావరణానికి, పర్యావరణానికి ఎలాంటి భంగం కలుగుతుందనే దానిపై దృష్టిపెట్టడం లేదు. ఎన్నివేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మాత్రమే ఆలోచిస్తాం. ప్రస్తుతం ఉన్న కాలుష్య నియంత్రణ బోర్డు, సంబంధిత వ్యవస్థల్లో ప్రక్షాళన జరగాలి అని అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతేగాక విశాఖపట్నం కాలుష్యంతో అల్లాడుతోందని, కాలుష్యనియంత్రణ చేయకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవని అధికారులను సీఎం జగన్ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. వేస్ట్ మేనేజ్‌మెంట్, మురుగునీటి పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. మురుగునీటిని శుద్ధిచేసిన తర్వాతే విడిచిపెట్టాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్‌పై ఫ్రెంచి ప్రతినిధి బృందంతో తాను చర్చించినట్లు సీఎం తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల్లో పూర్తిస్థాయిలో కాల్వలను పరిరక్షించాలన్నారు. మిషన్ గోదావరి తరహాలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం చేపట్టాలని, దీనిపై సరైన ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆక్వా పరిశ్రమలనుంచి వచ్చే వ్యర్థాలను శుద్ధి చేయాలని, ప్రతి ప్రభుత్వ, ప్రై%వేటు ఆస్పత్రుల్లో వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇ వేస్ట్‌కోసం కాల్ సెంటర్‌ను ఏర్పాట చేయాలని, దీనిపై కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ విషయంలో అంతర్జాతీయ సంస్థల సహకారం తీసుకుంటే మంచిదని, చైనా, జపాన్ సంస్థలతో చర్చలు జరపాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు.

ఈ సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, పర్యావరణశాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, అటవీ, పర్యావరణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో 'ఉదయ్'ంచిన డబుల్ డెక్కర్ రైలు

ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని... త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. వాల్తేరు డివిజన్ కొనసాగించాలని ఏపీఎంపిలు కేంద్రాన్ని కోరారని... పరిశీలనలో ఉందన్నారు. ప్రధానిగా మోదీ వచ్చిన తర్వాత రైల్వేశాఖ ద్వారా ప్రయాణికులకి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రైల్వేల ఆధునీకరణపై కూడా తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. భారతదేశంలోనే విశాఖ స్వచ్ఛతకు మారుపేరుగా వుందని కొనియాడారు. ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలను అభివృద్ధికి వెచ్చించామని నిధులను పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

***రాజకీయాలతో రైల్వేని ముడిపెట్టకూడదు***

విశాఖ- విజయవాడ అత్యంత రద్దీ ఉన్న రూట్‌లో ఉదయ్ ఎక్స్‌ప్రెస్ నూతన రైలును ప్రారంభించడం ఆనందంగా ఉందని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావు అన్నారు. జోన్ ఏర్పాటైన తర్వాత హెడ్‌క్వార్టర్‌గా విశాఖ నుంచి కొత్త రైళ్ల ప్రారంభించడానికి అనేక అవకాశాలున్నాయని తెలిపారు. ఉదయ్ ఎక్స్‌ప్రెస్ దేశంలోనే రెండోదని, కోయంబత్తూరు - బెంగళూరు మధ్య గత ఏడాది ప్రారంభమైందని అన్నారు. రాజకీయాలతో రైల్వేని ముడిపెట్టకూడదుని... విశాఖ రైల్వే జోన్‌పై టీడీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. వాల్తేరు డివిజన్ ఏర్పాటుపై తాము కూడా ప్రయత్నిస్తున్నామన్నారు.

**ప్రారంభోత్సవం రోజు:** విశాఖ-విజయవాడ (02701) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ విశాఖలో ఉదయం 11.30గంటలకు బయల్దేరి సాయంత్రం 4.50గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (02702) ఎక్స్‌ప్రెస్‌గా విజయవాడలో సాయంత్రం 5.30గంటలకు బయల్దేరి రాత్రి 11గంటలకు విశాఖ చేరుకుంటుంది.

**ఉదయ్ ఎక్స్‌ప్రెస్ హాల్టులు..:** ఉదయ్ డబుల్ డెక్కర్ రానూ..పోనూ దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్లలో ఆగుతుంది. ఈ రైలు 9 ఏసీ డబుల్ డెక్కర్ కోచ్‌లు, 2 మోటార్ పవర్‌కార్‌లతో నడుస్తుంది. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఎంవివి సత్యనారాయణ, గొట్టేడి మాధవి, జీవీఎల్ నర్సింహారావు, రఘురామ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు

బాక్సైట్ తవ్వకాలను రద్దు చేస్తామని వైఎస్ జగన్ ప్రకటించారు. గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు 2,226 హెక్టార్లలో బాక్సైట్ తవ్వకాలకు సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నారు.

ఐదు జీవోలు జారీ..

బాక్సైట్ తవ్వకాల అనుమతులు రద్దుకు సంబంధించి మొత్తం 5 జీవోలను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. జీవో నెంబర్ 80- విశాఖ జిల్లా అనంతగిరి మండలంలోని రక్తకొండ గ్రామ పరిధిలో 113.192 హెక్టార్ల బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు జీవో నెంబర్ 81- చింతపల్లి, అరకులో 152 ఎకరాల బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు జీవో నెంబర్ 82- అనంతగరి మండలం గాలికొండలో 93.886 హెక్టార్ల మైనింగ్‌లీజు రద్దు. జీవో నెంబర్ 83 - జెర్రెల బ్లాక్1 లో 85 హెక్టార్ల బాక్సైట్ మైనింగ్‌లీజు రద్దు జీవో నెంబర్ 84- జెర్రెల బ్లాక్2,3లో 617 హెక్టార్లకు సంబంధించి చింతపల్లిలో మైనింగ్‌లీజు రద్దు జీవో నెంబర్ 85- చింతపల్లి రిజర్వు ఫారెస్ట్‌లో జెర్రెల బ్లాక్3 లో మరో 460 హెక్టార్లలో మైనింగ్‌లీజు రద్దు

# అవగాహన పెంచుకోవడానికే సేఫ్టి డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్

అందిస్తామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రైనింగ్ తీసుకోకుండా ఎవరికి ఎల్ఎల్ఆర్ (లర్నింగ్ లైసెన్స్) ఇవ్వటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. చివరకు తన కొడుకు అయినా సరే కోచింగ్ తీసుకున్న తర్వాత మాత్రమే ఎల్ఎల్ఆర్ తీసుకోవాలని స్పష్టం చేశారు.

***ప్రభుత్వం అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుందిః ఎమ్మెల్యే మల్లాది***

ప్రమాదాలు నివారించడానికి, ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువస్తున్న సంస్కరణ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు.

# సీఎం జగన్‌పై బురదజల్లొద్దు

చంద్రబాబు పిల్లిలా అరిస్తే పులిలా గాండ్రించారని ఎల్లో మీడియా మొదటి పేజీలో వార్తలు రాస్తోందని, దేవతలు యజ్ఞం చేస్తుంటే రాక్షసులను అడ్డుకున్నట్లు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి పనులు చేస్తుంటే.. చంద్రబాబు అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఆయన గురువారం తాడేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఎల్లో మీడియా సాయంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తండ్రీ కొడుకులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు తన పాలనలో వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, రివర్స్ టెండరింగ్ ద్వారా అవినీతిని అరికడతామని సీఎం వైఎస్ జగన్ చెప్పారని, రివర్స్ టెండరింగ్ అద్భుతమైన విజయం సాధించిందన్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా పోలవరంలో 780 కోట్ల ప్రజా ధనాన్ని సీఎం ఆదా చేశారని కొనియాడారు. పీపీఏల ద్వారా ఏడాదికి రూ. 2,500 కోట్లు నష్టం ప్రభుత్వానికి వస్తుందని, పీపీఏల్లో వందల కోట్లు కమీషన్ పేర్లతో నొక్కేశారని అంబటి పేర్కొన్నారు.

రూ. 87వేల కోట్ల రైతు రుణాలను రూ. 24వేలకోట్లకు కుదించి.. అందులో రూ.15వేల కోట్ల రుణాలు మాత్రమే చంద్రబాబు తనహయాంలో మాఫీచేశారని, 4, 5 విడతల రుణమాఫీ నిధులు ఇవ్వకుండా చంద్రబాబు రైతులను మోసం చేశారని అంబటి మండిపడ్డారు. చంద్రబాబు ఇచ్చిన రుణమాఫీ హామీకి సీఎం వైఎస్ జగన్‌కు ఏమి సంబంధమని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్ గ్రామస్వరాజ్యంవైపు అడుగులు వేస్తుంటే.. గ్రామసచివాలయాల పరీక్షల పేపర్ లీక్ అయిందని ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు వీలుగా సీఎం వైఎస్ జగన్ రూపకల్పన చేశారని వివరించారు.

## భారతి స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

చోడవరం: ఆంధ్రాబ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా భారతి స్కాలర్ షిప్ పథకానికీా నెల 30లోగా ఆన్‌లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రా బ్రాహ్మణ కార్పోరేషన్ చోడవరం నియోజకవర్గ మాజీ సమన్వయ కర్త ఉపాధ్యాయుల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు చదువుకునే బ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధార్, మీ సేవ ద్వారా పొందిన ప్రస్తుత కుల దృవీకరణ పత్రం,ఆదాయ దృవీకరణ లేదా తెలుపు రేషన్‌కార్డు, ప్రసు& స్టడీ సర్టిఫికెట్, గత విద్యా సంవత్సరంకు సంబంధించిన మార్కు లిస్ట్, బ్యాంకు పాస్ పుస్తకం (ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు) మొబైల్ నెంబరు, ఈ మెయిల్ ఐ.డి, తల్లి దండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షలు మించని వారు ఆన్‌లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## చెరువును తలపిస్తున్న గాంధీనగరం ప్రాథమిక పాఠశాల

### ఇబ్బందులు పడుతున్న చిన్నారులు



చోడవరం: మండలంలోని గాంధీగ్రామ పంచాయతీ గాంధీనగరం మండల పరిషత్తు ప్రాధమిక పాఠశాల ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువును తలపిస్తుంది. పాఠశాల చుట్టూ పెద్దయెత్తున వర్షం నీరు చేరుకోవడంతో పాఠశాలకు వస్తున్న చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడుతున్న ప్రతిసారి ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందని, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కల్పించుకుని సమస్య పరిష్కరించాలని విద్యార్థులతల్లిదండ్రులు, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు కోరుతున్నారు.

## జనావాసాల మధ్య మద్యం షాపు పెట్టొద్దు

నర్సీపట్నం: జనావాసాల మధ్య మద్యం షాపు పెట్టవద్దని సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు డిసిహెచ్.అప్పారావు కోరారు గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అయ్యన్న కాలనీలో ప్రభుత్వం ద్వారా మద్యం షాపు పెట్టేందుకు నిర్ణయించారన్నారు. చుట్టు పక్కల జనవాసాలు, డిగ్రీ కళాశాల, తలుపులమ్మ తల్లి గుడి అతి దగ్గరలో ఉన్నాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు రాకపోకలు సాగించే ఈ ప్రదేశంలో మద్యం షాపు పెట్టాలని అధికారులు నిర్ణయించడం తగదన్నారు. దీనిపై కాలనీ మహిళలు నిరసన తెలియజేసేందుకు సిద్దమౌతున్నారన్నారు. కావున నర్సీపట్నం ఎక్సైజ్ సిఐ స్పందించి శివారు ప్రాంతంలో మద్యం షాపును ఏర్పాటు చేయాలని కోరారు.

## అప్పన్నను దర్శించుకున్న విద్యాశేష తీర్థులు స్వామీజీ



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని కర్ణాటకలోని వ్యాసరాజ మఠం స్వామీజీ విద్యా శేష తీర్థులు వారు శిష్య బృందంతో గురువారం దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న వీరికి సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం వెంకటేశ్వరరావు మేళతాళములు, మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలకగా అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసారు.

## భవిష్యత్‌లో కృత్రిమ మేధ కీలకం

### గీతంలో ఓక్‌హమా వర్సిటీ ఐటి నిపుణుడు



సాగర్‌నగర్: భవిష్యత్‌లో అన్ని రంగాలలోను కృత్రిమ మేధ (ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్) కీలక పాత్ర పోషించనున్నదని ఇప్పటికే సమాచార సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ ఉత్తమ ఫలితాలును అందిస్తోందని అమెరికాలోని సెంట్రల్ ఓక్‌హమా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ హంగ్ కె.సంగ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కంప్యూటర్ సైన్స్ సంబంద కోర్సులు చదివే విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేయాలని ఆయన సూచించారు. భారీ పెట్టుబడులు లేకుండా కృత్రిమ మేధ ఆధారంగా యువత కొత్త అవకాశాలను సృష్టించుకోవచ్చు నని అన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణతో జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ హంగ్ కె.సంగ్ తమ ఓక్‌హమా విశ్వవిద్యాలయంతో సంయుక్త అద్యయనాలతో పరస్పర ఒప్పందానికి ఆసక్తి కనబరిచారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ కోర్సులను, డేటా అనలటిక్స్, డేటా సైన్సు కోర్సుల విభాగాలతో సమావేశం అయ్యారు. కార్యక్రమంలో గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.కిషన్, అంతర్జాతీయ ప్రాజెక్టుల విభాగం సహయ డైరక్టర్ డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

చోడవరం: పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 29 ఆదివారం నుంచి అక్టోబరు 8 వరకు శరన్నవ రాత్రి మహెూత్సవాలు నిర్వహించ నున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు గౌరీ పార్వతిదేవి అమ్మ వారికి ఉదయం, సాయం త్రం విశేష కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, ఆరాధనలు, స్మార్త ఆగమరీత్యా దేవాదాయ శాఖ, భక్తులు, స్థానిక మహిళా మండలి సహకారంతో నిర్వహిస్తు న్నామన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/18-19/030**

1. ఎన్ డి (వి) వద్ద డిపార్ట్‌మెంట్ బయట ఏఎంసి కొరకు రిగ్గింగ్ షాప్ దగ్గర వైర్ రోప్ టెస్టింగ్ మెషిన్ కొరకు ఇ ప్రొక్యూర్‌మెంటు పద్ధతిలో డిజిటల్‌గా సీల్ వేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 52,200/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 30 సెప్టెంబరు 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 12 అక్టోబరు 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0153/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**


## 'మీ సేవ' ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు

విశాఖపట్నం: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడంతో గురురం నుండి 48 గంటలు సమ్మె చేస్తున్న మీ సేవ కేంద్రాల ఉద్యోగుల పోరాటానికి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) విశాఖ జిల్లా కమిటీ తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నది. మీ సేవ ఉద్యోగులు 15 ఏళ్ళగా సేవలందిస్తున్నారు. గ్రామ, వార్డు సచి వాలయాలు అక్టోబరు 2 నుంచి రానున్న నేప ధ్యంలో మీ సేవ కేంద్రాల ఉనికి ప్రశ్నార్థకరంగా మారింది. డిజిటల్ సహాయకులను గ్రామ సచివాలయాల్లో నియమిస్తున్నారు. మీ సేవ కేంద్రాల పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత ముప్పు ఏర్పడింది. గ్రామ సచివాలయాల్లో మీ సేవ ఉద్యోగులను విలీనం చేయాలి. ప్రయివేట్ ఏజెన్సీలను రద్దు చేయాలని కోరారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు..

### నిలిచిన వాహనాలు



నర్సీపట్నం: గురువారం కురిసిన భారీ వర్షానికి నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయం వద్ద గల గుర్రాలరోడ్డు వద్ద భారీ చెట్టు అడ్డంగా పడిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. దీంతో అధికారులు దీన్ని తొలగించే చర్యలు చేపట్టారు. చెట్లు పడిపోవడంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది దాన్ని సరిచేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

## జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల క్రీడా జట్ల ఎంపిక ప్రక్రియ వాయిదా

చోడవరం: పట్టణ శివారు గాంధీ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద గురువారం నిర్వహించాల్సిన జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల కబడ్డీ, బాల్ బ్యాట్‌మెంటన్ జట్లఎంపిక ప్రక్రియ ఎడతెరపిలేని భారీ వర్షాలు కారణంగా తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ శెక్రటరీ జి.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడ్డ ఎంపిక ప్రక్రియ అక్టోబరు 3న నిర్వహించనున్నామని, ఆయా కళాశాలల అధ్యాపకులు, క్రీడాకారులు గమనించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఏలేరు కాలువకు గండి

మాకవరపాలెం: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొండలఅగ్రహారం వద్ద బుధవారం రాత్రి 10 గంటల సమయంలో ఏలేరు కాలువకు గండి పడింది. గండి పడిన చోట కొండగెడ్డ ఉన్నప్పటికీ గెడ్డ పూర్తిగా మట్టితో కప్పబడటంతో నీటి ప్రవాహం గ్రామంలోకి చేరింది. భారీగా నీరు రావడంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు పరుగు తీశారు. నీటితో పాటు పురుగులు, పాములు ఇళ్లలోకి చేరడంతో భయాందోళనకు గురయ్యారు.

దీంతో కొందరు స్థానికులు రెవెన్యూ అధికారులు సమాచారం ఇచ్చారు. తహశీల్దార్ రాణిఅమ్మాజి సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం జివిఎంసి అధికారులతో మాట్లాడారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు భారీగా ఏలేరు కాలువలో నీరు చేరడంతో కొండలఅగ్రహారం గెడ్డ ప్రాంతం కావడంతో గండి పడినట్టు వారు తెలిపారు

నీటి ప్రవాహం కొండలఅగ్రహారం గ్రామంలోకి వెళ్లకుండా అన్‌రాక్ కంపెనీ వద్ద ఏలేరు కాలువ గేట్లు తెరిచి కంపెనీ చెరువులోకి నీటిని మళ్లిస్తున్నట్టు జివిఎంసి అధికారులు తహశీల్దార్‌కు తెలిపారు. అంతకీ నీటి ప్రవాహం తగ్గకుంటే మరో చోట గండి కొడతామని వారు వివరించారు.

ప్రస్తుతం కొండలఅగ్రహారం వద్ద అంగన్వాడీలు, వీఆర్వోలను పర్యవేక్షణ నిమిత్తం ఉంచారు. ప్రస్తుతం ఎటువంటి ప్రమాదం లేదని స్థానికులకు తహశీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేంద్రం, వీఆర్వోలు పాల్గన్నారు.

## ఉల్లి ధరను నియంత్రించాం

- రైతు బజార్లలో కిలో రూ. 25 మాత్రమే
- జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్



విశాఖపట్నం : బహిరంగ మార్కెట్లో పెరిగిన ఉల్లి ధరల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు కేజీ ఉల్లిపాయలు రూ. 25 లకే అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎల్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కర్నూలు నుండి కొనుగోలు చేసి, 27వ తేదీ నుండి జిల్లాలో రైతు బజార్ల ద్వారా సబ్సిడీ రేటు కిలోరూ. 25 చొప్పున డ్వాక్రా గ్రూపుల ద్వారా అమ్మడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని 13 రైతు బజార్ ల ద్వారా కుటుంబానికి ఒక కిలో చొప్పున విక్రయిస్తారు. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు.

## విశాఖలో హైకోర్టు ఏర్పాటు చేయాలి




విశాఖపట్నం : విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కోర్టు ఆవరణ బయట న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు దగ్గర నుండి జగదాంబ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది లక్ష్మణరావు మాట్లాడుతూ విశాఖకు హైకోర్టు కేటాయించడం వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. హైకోర్టు ఏర్పాటుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు అర్హతలు విశాఖకు ఉన్నాయని చెప్పారు. ఉత్తరాంధ్ర చిరకాల కోరిక హైకోర్టును తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయవాదులు పిల్లాల రాజు రాంబాబు, పలక శ్రీరామ్మూర్తి , రాంబాబు వై వి ఎల్ ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.



సరిగమప లలితకళా తోరణం భోధనా రీతిని పంచుకొంటున్న వేళ. ...ద్యాన ఆవస్యకత ని పి.వి రమణమ్మ వివిరించగా...బొమ్మల తయారీ.... హస్తకళల ఆవస్యకతని రమాదేవి వివరించటం జరిగింది. సంగీతం ద్వారా మానసిక ప్రశాంతత. ..మ్యూజిక్ థెరపీ. ...మొదలగు విషయాలను సవివరంగా వయ వస్థాపక అధ్యక్షురాలు హర్షవల్లి విపులంగా వివరించటం జరిగింది. కార్యక్రమమునకు మమ్మల్ని ఆహ్వానం పలికిన మధురానగర్ ప్రధాన ఉపాధ్యాయుడు దేవుడు బాబుకి ....కార్యక్రమంనకు హాజరయిన ఉపాధ్యాయ మిత్రులందరికీ హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు హర్ష వల్లి తెలియజేసారు.

శ్రీ శ్రీ సాయి సరిగమప లలితకళా తోరణం కార్యక్రమాలలో భాగంగా జి.వి.ఎం. సి.ప్రాధమిక పాఠశాల మధురానగర్ లో ఏర్పాటు చేసి నటు వంటి స్కూలు కాంప్లెక్స్ కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయ మిత్రులతో మా అనుభవాలను....మా

## తుపాన్ నేపద్యంలో అప్రమత్తంగా ఉండాలి



నాతవరం: తుఫాన్ నేపద్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని తాండవ డిఇ రాజేంద్రకుమార్ సూచించారు. గురువారం తన సిబ్బందితో కలిసి జలాశయ నీటి నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన విడుదల చేశామని, అప్పటికి 365.3 అడుగుల నీరు ఉండేదని చెప్పారు. జలాశయం నుంచి పంటలకు కుడి, ఎడమ కాలువలు ద్వారా రోజుకు 530 క్యూసెక్కుల నీరు విడుదల చేసినప్పటికీ ఎగువ ప్రాంతాలనుంచి జలాశయంలోకి నీరు చేరడంతో 369 అడుగులు నీరు ఉందని చెప్పారు. తుపాన్ హెచ్చరికలు నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నీటి నిల్వలు పరిశీలించాలని సూచించారు. ఈయనతో పాటు తాండవ ఎఈ రవికుమార్, నాతవరం, కోటనందూరు సెక్షన్ ఎఇలు ఉన్నారు.

## భీమిలిలో ఉధృతంగా అలలు



భీమునిపట్నం: భీమిలి రూరల్ మంగమారిపేట గ్రామంలో సముద్రపు అలలు ఉదృతంగా ఉండడంతో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తంశెట్టి.మహేష్ మరియుభీమిలి ఎమ్మార్వో కె వి ఈశ్వర రావు, సంబంధిత అధికారులు మత్స్యకారులు ఉండే ప్రాంతానికి చేరుకొని వారిని అప్రమత్తం చేశారు స్థానిక మత్స్యకారుల మహిళలు వారి యొక్క సమస్యలు డ్రైనేజ్, దోమల బెడద మరియు కరెంట్ లైట్స్ సమస్యలు ఉన్నాయని ఇంచార్జ్ మహేష్ కి చెప్పగా వెంటనే ఎం డి ఓ తో ఫోన్లో మాట్లాడి రేపు ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వై సి పి నాయుకులు, అల్లిపిల్లి నర్సింగ రావు , కె.ఎల్లా జీ, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌తో భేటీ అయిన ఏయూ వీసీ

విశాఖపట్నం : విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి న్యూదిల్లీలోని ఏపి భవన్‌లో గురువారం ఉదయం కలిసారు. ఈ సందర్భంగా వర్సిటీ స్నాతకోత్సవ నిర్వహణపై గవర్నర్‌తో చర్చించారు. స్నాతకోత్సవానికి హాజరు కావాలని గవర్నర్‌ను కోరారు. స్నాతకోత్సవ తగిన తేదీని సూచించాలని, స్నాతకోత్సవ నిర్వహణకు అనుమతి ఇవ్వాలన్నారు. వర్సిటీలో విద్యార్థులకు వేగవంతమైన సేవలు అందించే దిశగా చేపడుతున్న చర్యలను వివరించారు. కోర్సుల నిర్వహణ, సత్వర ఫలితాలు, ఉపాధి కల్పన తదితర అంశాలను తెలియజేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం తనకు ఎంతో ప్రత్యేకమని, వర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలపై తనకు అవగాహన ఉందని గవర్నర్ అన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భావితరాల ప్రశ్న

వాతావరణ మార్పును అరికట్టవలసిన తక్షణ ఆగత్యాన్ని సూచిస్తూ ఇటీవల రెండు ప్రధాన ఘట్టాలు చోటుచేసుకున్నాయి. ఇందులో ఒకటి ఐక్యరాజ్యసమితి ఆధ్యర్యంలో సోమవారం జరిగిన వాతావరణ కార్యాచరణ శిఖరాగ్ర సదస్సు. మరొకటి ఈ సదస్సు నేపథ్యంలో ఆయా దేశాల నాయకులపై ఒత్తిడి తేవడానికి ప్రపంచవ్యాప్తంగా విద్యార్థిలోకం శుక్రవారం జరిపిన ఒకరోజు నిరసన ప్రదర్శనలు. ప్రపంచవ్యాప్తంగా ఒకరోజు పాటు తరగతులకు హాజరుకాకుండా జరిపిన ఈ ప్రదర్శనల్లో లక్షలాదిమంది పాల్గొన్నారు. ఒక్క ఆస్ట్రేలియాలోనే మూడు లక్షల మంది విద్యార్థులు తమ భవిష్యత్తుకు భరోసా కావాలని గొంతెత్తారు. ఆ తర్వాత ఐక్యరాజ్యసమితి వాతావరణ కార్యాచరణ సదస్సులో పదహారేండ్ల స్వీడిష్ బాలిక గ్రెటా థన్‌బర్గ్ తన ఉద్వేగపూరిత ప్రసంగంలో ప్రపంచదేశాల నాయకులను నిలదీశారు. మీరు మా భవిష్యత్తును, మా స్వప్నాలను హరిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు. ప్రపంచం నాశనమైపోతుంటే చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉండటాన్ని ఆమె ఆక్షేపిస్తూ మీకెంత ధైర్యం అని ప్రశ్నించారు. 'ప్రజలు మరణిస్తున్నారు. పర్యావరణ వ్యవస్థలు ధ్వంసమైపోతున్నాయి. మానవాళి అంతరించిపోతున్నది. కానీ మీరేమో డబ్బు దస్కం, ఆర్థికాభివ ృద్ధి అంటూ కథలు చెబుతున్నారు' అంటూ ఆమె ఒక దశలో కన్నీళ్ళు పెట్టుకున్నారు. గ్రెటా ప్రపంచవ్యాప్తంగా వచ్చేతరాల ప్రతినిధిగా ప్రపంచదేశాల నాయకులను ప్రశ్నించారు. వచ్చే తరాలకు నివాసయోగ్యమైన భూగోళాన్ని అం దించడం ఈ తరం నాయకుల కర్తవ్యం. కానీ ఐక్యరాజ్యసమతి కార్యాచరణ సదస్సులో ప్రపం చ నాయకులు బాలల ప్రశ్నలకు అనుగుణంగా స్పందించకపోవడం విచారకరం. ప్యారిస్ వాతావరణ ఒప్పందంపై 2016లో సంతకాలు జరిగినప్పటికీ, ఇందుకు సంబంధించిన అంగీకారం ఒక ఏడాది ముందే జరిగింది. ఈ ఒప్పందంలో అంగీకరించిన ప్రకారం సభ్య దేశాలు 2020 నాటికి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణను అమలుచేయాలె. అయితే అనుకున్న దానికన్నా ఇం కా వేగంగా భూగోళం వేడెక్కుతున్నందువల్ల ఇం కా కఠినమైన లక్ష్యాలవైపు అడుగులు వేయాలె. కానీ ప్యారిస్ ఒప్పందంలోని లక్ష్యాలే అంతంత మాత్రమైనవి. వాటిని అమలుచేయడానికి అపసోపాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన ఐక్యరాజ్యసమితి కార్యాచరణ సదస్సులో తాము కొత్త లక్ష్యాలను, కార్యాచరణను ప్రకటించవలసి ఉండగా, ఏ దేశమూ ఆశించినరీతిలో స్పందించలేదు. అమెరికా, చైనా, యురోపియన్ యూనియన్, భారత్ స్పం దన కీలకమని పర్యావరణ ఉద్యమకారులు భావిస్తున్నారు. కానీ ఈ దేశాల నుంచి ఆశించిన ప్రకటనలు వెలువడలేదు. ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలిగిన అమెరికా పర్యావరణానికి హానికరమైన విధానాలను అనుసరిస్తున్నది. దాదాపు అరువై దేశాలు తాము కఠినమైన విధానాలను అమలుచేస్తామని ప్రకటించాయి. కానీ అవన్నీ చిన్నదేశాలు, దీవులు. పర్యావరణానికి ముప్పు వల్ల ఎక్కువగా నష్టపోతున్న బలహీన రాజ్యాలివి. మాటలు కాదు చేతలు కావాలంటూ ప్రధాని మోదీ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. తాము హరి త ఇంధనాలను వాడకాన్ని పెంచుతున్నట్లు ప్రకటించారు. అయితే శిలాజ ఇంధనాలను అరికట్టకపోగా, ఇంకా పెంచుతున్నదనే ఆరోపణలున్నాయి. అంతర్జాతీయ వేదికమీద ప్రసంగానికి అనుగుణంగా ప్రధాని మోదీ ఆంతరంగికంగా పర్యావరణహిత విధానాలను అమలుచేయవలసి ఉన్నది. ఐక్యరాజ్య సమితి వాతావరణ సదస్సు శాస్త్ర సలహా బ ృందం వెల్లడించిన ప్రకారం- భూగోళం అంచనాను మించి అతివేగంగా వేడెక్కుతున్నది. 2015 నుంచి ఈ ఐదేండ్ల కాలాన్ని అత్యంత గరిష్ఠ ఉష్ణోగ్రత గలదిగా గుర్తించారు. సముద్ర మట్టాలు పెరుగడం, సాగర జలాలు కాలుష్యమయం కావడం పెరుగుతున్నది. ఇటీవల దక్షిణ యూరప్ వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతతో ప్రజలు అల్లాడిపోయారు. బహమాస్‌లో వచ్చిన తుఫాన్‌తో పాటు మధ్య అమెరికా మొదలుకొని సైబీరియా వరకు అనేక వైపరీత్యాలు వాతావరణ మార్పు దుష్ప్రభావాలకు సూచికలు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం-భూగోళ వేడిమి పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్ దాటకుండా నియంత్రించాలె. వేడిమి పెరుగుదల ఇంతకుమించితే తద్వారా వచ్చే మార్పులు వినాశనానికి దారి తీస్తా యి. ఆ తర్వాత వేడిమిని తగ్గించినా ప్రయోజనం ఉండనంత నష్టం వాటిల్లుతుంది. వాతావరణ మార్పును అరికట్టడం ద్వారా ఈ భూగోళాన్ని నివాసయోగ్యంగా కాపాడుకోవడానికి నిరంతర ప్రయత్నాలు సాగవలసిందే. అందువల్ల నిర్దిష్ట లక్ష్యాలు విధిస్తూ వాటిని అమలుప రుచడానికి ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవాలె. ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సు ముగిసింది. కానీ సమస్య ఇంకా మిగిలే ఉన్నది. తదుపరి అంతర్జాతీయ సదస్సు ఐక్యరాజ్యసమితి 'కాప్ 25' డిసెంబర్‌లో చిలీలోని శాంటియాగోలో జరుగుతుంది.

# విశాఖ అభివృద్ధిని ఓర్వలేక టిడిపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు

**మాజీ మంత్రి అయ్యన్న విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు..**

**ఐదేళ్ల భూ కబ్జాలను అడ్డుకున్న పోలీసులపై విమర్శలు చేయడం తగదు.**

**రానున్న కాలంలో విశాఖలో కబ్జాదారుల చేతుల్లో ఉన్న సర్కారు భూములు స్వాధీనం చేసుకోవడం ఖాయం**

**టీడీపీ నేతల ఐదేళ్ల అక్రమాలకు అడ్డుకట్ట పడుతోంది**

**వంద రోజుల్లోనే సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలకు జనం నీరాజనం పలుకుతున్నారు..**



విశాఖ సిటీ : అంతర్జాతీయ స్థాయిలో శరవేగంగా అభివ ృద్ధి చెందుతున్న విశాఖను నిరాభివ ృద్ధి పాలు చేసేందుకు టీడీపీ పన్నగాలు పన్నుతుందని వైసీపీ అధికార ప్రతినిది కొయ్య ప్రసాద్ రెడ్డి దుయ్యపట్టారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా తో మాట్లాడుతు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నిజాయితీగా వ్యవహరిస్తున్న అధికారులపై దుర్భాషలాడడం, వారి పనికి ఆటంకం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న అయ్యన్న తన నోరుని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. గంజాయి, లిక్కర్ మాఫియా డాన్లుగా ప్రజల్లో అయ్యన్నతో సహా అతని అనుచరులకు పేరుందని విమర్శించారు.భూకబ్జాలకు చెక్ పెట్టి, మద్యం నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చెయ్యడం మంచిది కాదని విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధ్యక్ష్యుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అబద్దాల్లో అవార్డు ఇవ్వాలని అన్నారు. సంపూర్ణ ఫీజ్ రియంబర్స్ మెంట్ కి కూడా తూట్లు పొడిచి విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేసిన ఘనత టీడీపీ సర్కార్ కె దక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివ ృద్ధిని అభినందించడం కాకుండా కించపరచడం భావ్యం కాదని అన్నారు. వైసీపీ పాలనకు ప్రజలు పూర్తి మంత్రముగ్ధుల అవుతున్నారని, రీ ట్రెండ్రింగ్ విధానంతో పోలవరంలో జరిగిన అవినీతిని బట్టబయలు చేస్తున్న ప్రక్రియపై ప్రజల హర్షం వెల్లువెత్తుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, రాష్ట్ర అదనపు కార్యదర్శి రవి రెడ్డి, మొల్లి అప్పారావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగ రామ ప్రసాద్, ముఖ్య నాయుకులు సతీష్ వర్మ, నగర అనుబంధ విభాగాలు అధ్యక్షులు బొని శివ రామక ృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బాకి శ్యాం కుమార్ రెడ్డి, ఆనంద్, ఆల్ఫా క ృష్ణ, పార్లమెంట్ అనుబంధ విభాగాలు అధ్యక్షులు వేంపాడ శ్రీనివాస్ రెడ్డి, పిల్లా వెంకట లక్ష్మి, కే రామన్న పాత్రుడు, రెయ్యి వెంకట రమణ, యువ శ్రీ, రాధ, రాష్ట్ర అనుబంధ కమిటిలు సభ్యులు శ్రీదేవి వర్మ, అల్లం పాళీ రాజ బాబు తదితరులు పాల్గొన్నారు.



దసరా సెలవులలో ఒకరోజు పాఠశాల అదనంగా నడుపుకొనుటకు ప్రైవేట్ పాఠశాల జెఎసి యూనియన్ విశాఖపట్నం ఆర్‌జెడి నాగేశ్వరరావును కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చి విన్నవించడం జరిగింది. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్‌రావు, శ్రీనివాసరావు, భాస్కరరావు, రామరాజు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను జయప్రదం చేయాలి



అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం శతకం పట్టువద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయం ఆద్వర్యంలో జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని, ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి జయవీర్ విజ్ఞప్తి చేసారు. గురువారం స్థానిక భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు ఉత్స వాలు జరుగుతాయన్నారు. అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంట్ సభ్యురాలు కాండ్రేగుల సత్యవతి , మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆద్వర్యంలో పది రోజుల పాటు అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసందర్బంగా పట్టణ పరిధిలో ఉత్సవ నిర్వాహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 29 నుండి 8 వ తేదీ వరకు మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాలాదారణ చేసిన 1500 మంది భవానీ భక్తులకు అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందన్నారు. 29 నుండి కుంకుమ పూజలు హోమాలు జరుగుతాయన్నారు. రథయాత్ర ప్రారంభమవు తుందన్నారు. అలాగే 300 మంది వికలాంగులకు 5 వ తేదీన బట్టలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేస్తామన్నారు. 6న ఏడువేల మంది ముత్తయిదువులకు పసుపు, కుంకుమ గాజులు, జాకెట్ ముక్క ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. ఎనిమిదిన తిరుగు రథోత్సవ జాతర అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు పదిట్రాక్టర్లపై నవదుర్గల ఊరేగింపు జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి కేరళా వాయిద్యాలు, వంటి భారీ నేల వేషాలు జానపద కళారూపాల ప్రదర్శన ఉంటుందన్నారు. అలాగే స్టేజి ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ పురప్రజల సహకారంతో ఈ ఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు విచ్చేసి ఉత్సవాన్ని తిలకించి జయప్రధం చేయాలని అన్నారు. మందుగుండు సీతారామయ్య బాణాసంచా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షనగా ఉంటుందన్నారు. కోటవురట్లకు చెందిన ఎఎన్ఎల్ఎస్ లైటింగ్ వారి 27 లైటింగ్ కట్ ఔట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబందించిన కరప్రతం ఆవిష్కరించారు. ముందుగా ఉత్సవ విశేషాలను వ్యవస్థాపకులు పివి రమణ, కొణతాల బాబూరావు, కొణతాల మురళీ కృష్ణ, ఎస్ఎల్‌జిటీ సన్యాశి నాయుడు, కెఎం నాయుడు వివరించారు. ఈ కార్య క్రమంలో దాడి కృష్ణ, పెంటకోట జగదీష్, కెఎన్‌వి సత్య నారాయణ, కాండ్రేగుల నాయుడు, కెఎన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సమయం (కవి సమయం)

## 'వితేక్షణ'

వితేక్షణ ఉంటే... ఉంటే;
విజయం నీదే... నీదేరా!
మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా!
మత్తులోన పడితే గమ్మత్తు గచితౌదూరా!
ముందు... ముందుకొస్తున్నాయి
పెద్ద పరీక్షలు
వేకువజామున లేచి చదువుకొమ్మురా!
అలా అన్నానని కంఠస్తా చెయికురా!
పరిజ్ఞానముతో చదువుకొమ్మురా!
లేకుంటే ఫస్టుక్లాస్ వాడివల్లా!
థర్డ్ క్లాస్ అయ్యేవురా! ...॥వితేక్షణ॥
చెట్టు కొమ్మపై ఆవలిఒడ్డున ఉండి
కొమ్మను నరకకురా!
క్రిందపడి అంగవైకల్యుడు వౌదువురా!
ముందుకు దూసుకుపొమ్మని
శ్రీశ్రీ అన్నాడని ముందుకు పోకురా!
వెనుకకై పోకుండా ఉండమని ...॥వితేక్షణ॥
మల్ల యుద్ధములో జరాసంధుడి తోడలు
విరిచిన బీమునకు అవి వ్యతిరేక చేయిమని
సూచనలు శ్రీ కృష్ణుడు ఎందుకిచ్చాడు
అలా చేస్తే జరాసంధుజ మరణిస్తాడని
గురువుల సూచనలు పాటిస్తే విజయం తథ్యమని ...॥వితేక్షణ॥
వితేక్షణ ఉంటే;
కురుక్షేత్ర సంగ్రామము జరిగేనా!
నిండు సభలో ద్రౌపతిని వస్త్రాభరణ
చేసే వాళ్లా కౌరవులు
వితేక్షణ ఉంటే;
అభలలపై యాసైడ్ దాడులు చేసేవాళ్లా!
ఉరిశిక్షలకు బలియైయేవాళ్లా! ...॥వితేక్షణ॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం : 7702977293

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : చతుర్ధశి రా.2.54; పుబ్బ రా.1.05; ఉ.వ.10.11ల 11.40.

**శుక్రవారం 27-09-2019**

a **మేషం** : కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది.ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందర పాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. b **వృషభం** : దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు.c **మిథునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. d **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అను కున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. f **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. g **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. ఉపాధ్యా యులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభి స్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసు కుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరిం తగా శ్రమించవలసి ఉంటుంది. i **ధనుస్సు** : బంధుమిత్రులతో విందు వినో దాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కా రం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది. j **మకరం** : వ్యవహారానుకూలత, నూతన కార్యాములకు శ్రీకారం చుడతారు. ధైర్యంగా ముందుకు వెళతారు. నూతన పరిచయాలు వలన లాభం కలుగును. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. k **కుంభం** : వృత్తి వ్యాపారాలు అను కూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు, మీ మాట లెక్క చేయకుండుట, శరీర అలసట, అధిక ధనవ్యయాలు, వృత్తి వ్యాపారాలు అనుకూలించి ననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. L **మీనం** :యశోభూషణ ప్రాప్తి, నూతన పరిచయాలు లాభించును. శుభమూలక ధనవ్యయం, విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి, ధైర్యంతో కూడిన పనులు చేస్తారు.

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన



ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్వేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడం వల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబం ధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్టి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.




## LOSS OF PASSPORT

PASSPORT NO.R4544528, Issued on 6th Sept,2017 at Visakhapatnam Passport Office, belonging to **CHIKKALA GANGABHAVANI** has been lost while I was traveling from Karakuduru Village to Gollala Mamidada by motor cycle for taking photostat copies, found that my passport missing, Finders **contact 8977221117, Residing at D.No.5-75, SC COLONY, KARAKUDURU, PEDAPUDI MANDALAM, EAST GODAVARI**

## CHANGE OF NAME

**I, GUDIA MUNNA SAHU S/O GUDIYA MADHAVA SAHU Residing at Door No. 5-42, JADUPUDI RS. BELAGAM Kaviti Mandal, Srikakulam Dist. AP Do hereby declared that Changed my old name GUDIA MUNNA SAHU to New name GUDIYA MUNNA SAHU I request all to consider my name GUDIYA MUNNA SAHU S/O GUDIYA MADHAVA SAHU**

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**OS 35/2019**

**Between**
**Vegi Rama ...Petitioner/Plaintiff**
**And**
**1.Peela Ramanamma**
**2.Adari Santhosh Kumara**
**3.Seragadam Nagesh**
**4.Seragadam Lakshmi ...Respondents/Defendants**
**To:**
**D3 :**
**Seragadam Nagesh**
**S/o.Nageswar Rao,**
**Hindu, aged 28 years,**
**D.No.14-75, Opposite Pendurthy Police Station,**
**Sagrada Nagar, Pendurthy Mandal,**
**Visakhapatnam.**

**NOTICE**

ఇందుమూలంగా ప్రజల యావన్మందికి తెలియజేయునది ఏమనగా Seragadam Nagesh కు మిమ్మల్ని 3వ ప్రతివాదిగా పెట్టి పై నెంబరు దావాలో వాది గారు దావా పెట్టినందున, పై నంబరు దావా వాయిదా **తేది 18-10-2019**న మీ తాలూకా హాజరు నిమిత్తం వాయిదా అయ్యి వున్నది. కావున పై వాయిదాకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో **18-10-2019**న హాజరు అయ్యి మీ తరుపున వాదన తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా శ్రీ కోర్టు వారు వాది వారికి డిక్రీ ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

**BY ORDER**
**RAJESH MATCHA, M.Sc.LLM**
**(పిటిషనర్ తరపు న్యాయవాది)**
**Near Vinayaka Temple, Sri Sai Madhavanagar, Naiduthota, VSP-47.**
**Cell: 9515970337, 9494668797**

Bheemunipatnam
Dt: 26-09-2019

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**I.A No.46/2019**

**Between**
**Vegi Rama ...Petitioner/Plaintiff**
**And**
**1.Peela Ramanamma**
**2.Adari Santhosh Kumara**
**3.Seragadam Nagesh**
**4.Seragadam Lakshmi ...Respondents/Defendants**
**To:**
**R3 :**
**Seragadam Nagesh**
**S/o.Nageswar Rao,**
**Hindu, aged 28 years,**
**D.No.14-75,Opposite Pendurthy Police Station,**
**Sagrada Nagar, Pendurthy Mandal,**
**Visakhapatnam.**

**NOTICE**

ఇందుమూలంగా ప్రజల యావన్మందికి తెలియజేయునది ఏమనగా Seragadam Nagesh కు మిమ్మల్ని 3వ ప్రతివాదిగా పెట్టి పై నెంబరు దావాలో వాది గారు దావా పెట్టినందున, పై నంబరు దావా వాయిదా **తేది 18-10-2019**న మీ తాలూకా హాజరు నిమిత్తం వాయిదా అయ్యి వున్నది. కావున పై వాయిదాకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో **18-10-2019**న హాజరు అయ్యి మీ తరుపున వాదన తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా శ్రీ కోర్టు వారు వాది వారికి డిక్రీ ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

**BY ORDER**
**RAJESH MATCHA, M.Sc.LLM**
**(పిటిషనర్ తరపు న్యాయవాది)**
**Near Vinayaka Temple, Sri Sai Madhavanagar, Naiduthota, VSP-47.**
**Cell: 9515970337, 9494668797**

Bheemunipatnam
Dt: 26-09-2019

## డాక్యుమెంట్స్ పోయినవి

**బి.అఖిల W/o. బి.దేముడుబాబు అను నేను ఆగస్టు నెల 18వతేదీన అక్కయ్యపాలెం వద్ద రిజిష్టరు ఆఫీసు నండి పోర్టు క్వార్టర్స్‌కు ఆటోలో వెళ్తుండగా మార్గం మధ్యలో నా యొక్క డాక్యుమెంట్స్ పడిపోయినవి.**

**డాక్యుమెంట్స్ నెంబర్లు : -**
**1) 975/2015-Extent 350 Sq**
**2)3036/2014 - Extent 0.21 3/4సెంట్లు**
**3)1970/2008 - Extent 0.27సెంట్లు**
**4)2877/2006 - Extent 0.23సెంట్లు**
**5)3368/2010 - Extent 0.21 3/4సెంట్లు**
**6)4631/2012 - Extent 0.20 1/4సెంట్లు**
**7)1399/2012-Extent 0.23సెంట్లు**
**8)3029/2014 - Extent 0.28 1/4సెంట్లు.**
**డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.**

**బి.అఖిల**
**సెల్ నెం: 9505536079**


# వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఉపాధ్యాయులను, మెడికల్ అధికారులను కోరిన మండల విద్యాశాఖాధికారి జోసెఫ్



పెద్దాపురం : వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యా శాఖాధికారి జోసెఫ్ ఉపాధ్యాయులను, మెడికల్ అధికారులను కోరారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మండలపరిధిలో గల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మెడికల్ ఆఫీసర్లతో కలిసి వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఈవో జోసెఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్10న వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు.అక్టోబర్ 10 నుండి 16 వరకు అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. రెండవ విడత నవంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు అవసరమైన విద్యార్థులకు శస్త్ర చికిత్సలు చేయించడం జరుగుతుందని చెప్పారు. మొదటి స్క్రీనింగ్ లో చికిత్స అవసరమైన విద్యార్థులను గుర్తించి ఆమేరకు తదుపరి చికిత్స అందించనున్నట్లు తెలిపారు.అవసరమైన చిన్నారులందరికీ ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పులిమేరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ రామ్ నాయక్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి సూచించిన మార్గదర్శకాలను ఈ శిక్షణా తరగతిలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం లోని ఉపాధ్యాయులు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# జ్వర బాధితులకు వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలి



జ్వర బాధితులను పరామర్శిస్తున్న సిపీఎం నాయకులు కె.సింగులు



కాశీపట్నం గ్రామంలో పేరుకు పోయిన చెత్త

అనంతగిరి : అనంతగిరి మండలంలో గల కాశీపట్నం పంచాయతీ కాశీ పట్నం గ్రామంలో సిపిఎం మండల నాయకులు కె,సింగులు, ఎస్ కొండలరావు, కాశీపట్నం ,రెల్లి వీధి యస్ టి, వీధి, లో పర్యటించి జ్వర బాధితులను పరామర్శించారు గత వారం రోజుల నుండి వర్షాలు విప రీతంగా పడటం వల్ల ఇక్కడ ప్రజలకు మలేరియా డెంగ్యూ వైరస్ వివిధ రోగములు శమరియు పచ్చ కామెర్లతో బాధపడుతున్నారని వారు అన్నారు వీధులలో చెత్త ఎక్కడ పడితే అక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిందని దీనివలన దోమలు పెరిగి పోయి వివిధ రోగాలకు ప్రజలు గురవుతున్నారని వారు అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి జ్వర బాధితులకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని మెరుగైన వైద్యం అందించాలని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వారికి ఫోన్ ద్వారా కోరా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సింహాద్రినాధునికి చందన నిమిత్తం లక్ష విరాళం



సింహాచలం : భక్తుల కొంగుబంగారం సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పెద్దింటి శ్రీధర్ అనే స్వామి భక్తుడు 1లక్ష రూపాయలు విరాళం ను స్వామి చంధనానికి గాను సమర్పించారు ఈ చెక్ ను గురువారం నాడు ఆయన కుటుంబ సభ్యులు ఆలయ ఏ ఈ ఓ పులి రాంబాబు మరియు స్థానాచార్యులుకుఅందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశార.

# భోగాపురంలో తాచేరు నీటి ప్రవాహానికి కోతకు గురైన రహదారి



భోగాపురంలో చెక్‌డామ్ సమీపంలో కోతకు గురైన రాపేటివారి కళ్లాలకు వెళ్ళే రహదారి

చోడవరం : మండలంలోని సి.భోగాపురం గ్రామం రాపేటివారి కళ్లాలకు వెళ్ళే ప్రధాన రహదారి చెక్ డామ్ సమీపంలో తాచేరు, బొడ్డేరు నదుల ప్రవాహదాటికి భారీగా కోతకు గురైంది. గ్రామంలోని ఎక్కువ మంది రైతులు తమ కళ్ళాలకు వెళ్ళేందుకు ఇటుగానే వెళుతుంటారు. అయితే గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నదీ ప్రవాహం పెరగడంతో గ్రావెల్ రోడ్డుకు భారీగా గండిపడింది. దీంతో అటుగా రాకపోకలు నిలచిపోయాయి.

నది ఉద్రుతి మరింత పెరిగితే రహదారి పూర్తిగా కోతకు గురై పంట పొలాలు పూర్తిగా మునిగిపోయే ప్రమాదముందని, అధికారులు వెంటనే మర మ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# ఘనంగా చిలకమర్తి లక్ష్మి నరసింహ జయంతి

భీమునిపట్నం : ప్రముఖకవి, రచయత, నాటకకర్త, పాత్రికేయుడు విద్యావేత్త చిలకమర్తి లక్ష్మి నరసింహం జయంతి రాయి ప్పాలెం జీవిఎంసి ప్రాధమిక పాఠశాల హెచ్.ఎం.రెడ్డిపల్లి అప్పల రాజు ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం అప్పలరాజు మాట్లాడుతూ 19వ శతాబ్దం చివర 20 వ శతాబ్దం ఆరంబ కాలం లో తెలుగు సాహిత్యం అభివ ృద్ధికి తెలుగు నాడు ఆదునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన మహా మహులలో చిలకమర్తి ఒకరు అని అన్నారు.సామాజికంగా వెనుక బడిన వర్గాల కోసం రామమోహన్ పాఠశాలను స్థాపించారని తెలియజేశారు.

# సెజ్‌లో కార్మికులకు 20 వేలు బోనస్ చెల్లించాలి

## కార్మికులకు జీతాలు పెంచాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము



అచ్యుతాపురం : కార్మికుల కష్టంతో వందల కోట్ల రూపాయలు లాభాలు సంపాదిస్తున్న యాజమాన్యాలు ప్రతి సంవత్సరం దసరా ముందు సెప్టెంబర్ నెల జీతంతో కలిపి బోనస్ ఇవ్వాలి కాని ఇప్పటివరకు బోనస్ ప్రకటించక పోవడం అన్యాయమని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిఐటియు నాయకులు కార్మికులకు బోనస్ చెల్లించాలని పరిశ్రమల వద్ద, అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో కరపత్రాలు పంపిణి చేశారు. బోనస్ యాజమాన్యం దయాదాక్షిణం కాదని, కార్మికుల హక్కన్నారు. బ్రాండిక్స్ కు పరిశ్రమల శాఖ, ఏపిఐఐసి చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రటరి లు పర్యటించి బ్రాండిక్స్ బేష్ అని వెళ్లిపోతున్నారని, కాని బ్రాండిక్స్‌లో పనిచేస్తున్న కార్మికుల జీతాలు గురించి పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. యాజమాన్యాలు కార్మికుల శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోము నాయుడు, వరహాలు, దినేష్ తదితరులు ఉన్నారు.

# యూనివర్సిటీ హాకీ టీమ్‌లో ఎంపికైన వీరబాబు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల వై.యన్.కళాశాల నర్సాపురం నందు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో జరిగిన ఇంటర్ కాలేజ్ గేట్ కమ్ యూనివర్సిటీ హాకీ టీమ్ సెలక్షన్స్ లో అన్నవరం శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాలకు చెందిన రెండవ సంవత్సరం బిఎస్సీ ఎంపిసి విద్యార్థి బంధం.వీరబాబు ఎంపికైనాడు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మూర్తి మాట్లాడుతూ వీరబాబు యూనివర్సిటీ స్థాయి నుంచి నేషనల్ స్థాయి వరకు ఎదిగి మంచి ప్లేయర్ గా గుర్తింపు,పేరు తెచ్చుకొని కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు.ఈ సందర్భంగా వీరబాబును పలువురు అధ్యాపకేతర బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో లెక్చ రర్స్ లోవరాజు, అప్పారావు, రమణ. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ-వర్క్‌షాప్



భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ వారి భాగస్వామ్యంతో మూడు రోజులపాటు ఆర్ డి వో విత్ స్కాచ్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ హార్డ వేర్ రంగంలో ఏ విధంగా ఉపయోగ పడుతుందో తెలుసు కొని ఈ మూడు రోజుల పాటు అనేక సాఫ్ట్ వే ర్ మరియు హార్డ్ వేర్ మిడ్ యూస్ శిక్షణ పొందారు .ఈ వర్క్ షాప్ ద్వారా ఎలక్ట్రానిక్స్ హార్డ్ వేర్ ఇండస్ట్రీలో ఏ విధంగా ఉపయోగపడుతుందో తగిన పరిజ్ఞానం పొందారు. అని ఏపీఎస్ ఎస్‌డిసి ఎలక్ట్రానిక్స్ శిక్షకుడు సుమంత్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ వి శివ భాస్కర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎన్ వి గణేష్ డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఐ శ్రవణ్ కుమార్, డైరెక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్, ఎస్.రాఘవరావు, పిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు అధికంగా ఉన్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంది



నర్సీపట్నం : వర్షాలు అధికంగా ఉన్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని సంచార మలేరియా డెంగ్యూ అవగాహన బృందం ప్రజలకు తెలిపారు. వెంకునాయుడు పేట తదితర వార్డులో వారు పర్యటించారు. నిలవ ఉన్న నీటిని పార ద్రోలే ప్రక్రియ చేపట్టారు. హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి హెల్త్ అసిస్టెంట్ జయకుమార్ పలువురు ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు ఎఎన్ఎంలు పాల్గొన్నట్లు విజయభాను ప్రతినిధికి తెలిపారు.

# నేడు ఇ.మర్రిపాలెంలో రచ్చబండ

## నాయకులు, కార్యకర్తలకు ఇల్లపు పిలుపు



పరవాడ: జివిఎమ్‌సి యాభై అరోవ వార్డు పరిది ఏడుమెట్ల మర్రిపాలెంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ స్టేట్ వైసిపి సేవాదళ్ సెక్రటరీ ఇల్లపు ప్రసాద్ తెలిపారు. గురువారము అయన మాట్లడుతూ నేడు ఏడుమెట్ల మర్రిపాలెంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హజరు అవుతారనీ తెలిపారు.

ఈ కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయ వంతము చేయాలని ఇల్లపు ప్రసాద్ కోరారు.

### ఈనెల 28, 29వ తేదీలలో

# 18వ ఆక్వా టెక్ ఎక్స్‌పో




అమలాపురం : 18వ ఆక్వా టెక్ ఎక్స్‌పోను స్థానిక కాలేజీ రోడ్డులోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఈ నెల 28, 29వ తేదీలో రెండు రోజులు నిర్వహిస్తున్నామని ఆక్వా టెక్ ఎక్స్ పో నిర్వాహకులు కె జోషఫ్ తెలిపారు. స్థానిక కళ్యాణ మండలంలో జోషఫ్ అధ్యక్షతన గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో కోనసీమ ఆక్వా కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు రుద్రరాజు వెంకటరాజు(నానిరాజు)ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ఆక్వా టెక్ ఎక్స్‌పోలో ఆక్వా సాగు చేసే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అలాగే ఈ ఎక్స్ పోలో ఆక్వా సాగులోని మెళుకువలు, అధునాతన పద్దతులుతో సాగు, ఫీడ్, మట్టి నమూనాలు, మందులు తదితర అంశాలు ఆక్వా రైతులకు వివరిం చడం జరుగుతుందన్నారు. కోనసీమలోని రైతులుందరూ ఈ ఆక్వా టెక్ ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఆక్వా టెక్నికల్ ఆఫీసర్ అజయ్ మాట్లాడుతూ కోనసీమను ఆక్వా హబ్‌గా తయారుచేయాలని ఈ ఎక్స్ పో ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నిర్వాహకులు జోషఫ్ మాట్లాడుతూ ఈ ఆక్వా ఎక్స్‌పోలో 36 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, వీటికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదన్నారు. ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి పినిపే విశ్వరూప్, వ్యవసాయ శాఖా మంత్రి కురసాల కన్నబాబు, గృహ నిర్మాణ శాఖా మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజులు ప్రారంభిస్తారన్నారు. అలాగే ఎంవిఎస్ నాగిరెడ్డి, అమలాపురం ఎంపి చింతా అనూరాధలతోపాటు ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు. కోనసీమలోని రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కె.జోషఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో కోనసీమ ఆక్వా రైతు సంఘం సెక్రటరీ యాళ్ళ వెంకటానందం, ట్రెజరర్ దుర్గరాజు, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌వివి వర్మ, గౌరవాధ్యక్షులు పి రాజశేఖర్, ముఖ్య సలహదారులు సిహెచ్ నాగభూషణం పాల్గొన్నారు.

# వచ్చేనెల 20న జిల్లా స్థాయి యోగా పోటీలు



చోడవరంలో విలేఖరులతో మాట్లాడుతున్న జిల్లా యోగా సంఘం అధ్యక్షులు పుల్లేటి సతీష్

చోడవరం : చోడవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వచ్చే నెల (అక్టో బరు) 20న జిల్లా యోగా ఫెడ రేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించ నున్నట్లు స్థానిక పతంజలి యోగా శిక్షణా కేంద్రం నిర్వా హకులు, జిల్లా యోగా సంఘం అధ్యక్షులు పుల్లేటి సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీలు 8-14, 14-20, 20-30, 30-40, 40-50, 50-60 వయస్సుల వారికి మొత్తం 6 విభాగాల వారీగా ఈ పోటీలు ఉంటాయన్నారు. జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించిన వారు నవంబరు 9, 10 తేదీలలో నంధ్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఆశక్తి గల వారు మరిన్ని వివరాలకు ప్రముఖ యోగా గురువు పుల్లేటి సతీష్ 9291 276900, యోగా మాష్టారు బర్నికాన మోహన్ కుమార్ 6281931844 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# జనావాసాలు, ఆలయాలవద్ద మద్యం షాపు వద్దంటూ మహిళల ఆందోళన



మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ బోళ్లవీధి రామాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

చోడవరం : జనావాసాలు, ఆలయాల వద్ద మద్యం షాపు వద్దంటూ బోళ్లవీధి రామాలయం వద్ద స్థానిక మహిళలు గురువారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. చోడవరం పట్టణ వై.సి.పి అధ్యక్షురాలు అల్లాడ భవానీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద యెత్తున మహిళలు పాల్గొని ఇళ్ల మధ్య, ఆలయాల వద్ద మద్యం షాపు ఏర్పాటు చేయవద్దంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రతి ఏడాది ఇక్కడి బోళ్లవీధి రామా లయం ఇంద్రజ్యుమ్నం వద్ద జగన్నాథస్వామి దశావతార సందర్శన, స్వామి వారి ఉత్సవాలు నిర్వహిస్తామని అటువంటి ప్రదేశాలలో కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం తగదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి జనావాసాలు, ఆలయాలవద్ద మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు హారిక రామకృష్ణ, చోడవరం కేశవ స్వామి ఆలయం అర్చకులు సుదర్శనం సీతారాచార్యులుతదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అమెయా వరల్డ్ స్కూల్ విద్యార్థి



భీమునిపట్నం: సంగివలస లో గల అమెయా వరల్డ్ స్కూల్ విద్యార్థి దినేష్ కుమార్ బెహరా రాష్ట్ర స్థాయి అండర్ 17 ఎస్‌జిఎఫ్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు, భీమిలి స్టేడియం లో జరిగిన ఎంపికలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 28, 29, 30 తేదీలలో చిత్తూరు జిల్లా మదనపల్లి లో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడని స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ భానోజీరావు తెలియజేశారు. దినేష్ ఎంపిక అవ్వటం చాలా ఆనందంగా ఉందని, గత సంవత్సరం కూడా జాతీయ స్థాయిలో పాల్గొని తృతీయ స్థానం సాధించాడని స్కూల్ డైరెక్టర్ తులసి మండవ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ బోరా, ఉపాధ్యాయులు దినేష్ కుమార్ ని అభినందించారు.

# నర్సీపట్నం తుని రోడ్డులో ప్రవహిస్తున్న గెడ్డ నీరు



నాతవరం : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాతవరం మండలంలోని గన్నవరం మెట్ట వద్ద నర్సీపట్నం తుని రహదారిలో గెడ్డ నీరు జోరుగా ప్రవహిస్తుంది. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం నుంచి ఈ నీటి ఉధృతం అధికం కావడంతో వాహన దారులు సాహసించలేదు. మరికొద్ది తప్పనిసరిగా పరిస్థితిలో పారుతున్న నీటిలోనే వెళ్లడం కనిపించింది. కాగా నర్సీపట్నం తుని వెళ్లే ఆర్టీసి బస్సులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై అవగాహన



అట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మండలంలోని జి.వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాంశాలలో విశాఖపట్నం ఆకాంక్ష చిల్డ్రన్స్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు ఎస్.రవితేజ గురువారం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను, బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలు, స్వచ్ఛభారత్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ పంపిణీ చేశారు. అదే విధంగా బాలికలకు శానిటరీ నాపికిన్స్ కూడా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జి.సత్యనారాయణ, కె.దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీఓను పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలి

**టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సత్యానందరావు**



రావులపాలెం : స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం కొత్తపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు ఋణమాఫీని ప్రస్తుత వైకాపా ప్రభుత్వం జి.ఓను రద్దు చేసి రైతులకు తీరని అన్యాయం చేసిందని, చంద్రబాబు ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో సుమారు 14 వేల కోట్లకు పైబడి రైతులకు ఋణ మాఫీ చెల్లించి, 4,5 విడతల్లో ఇవ్వవలసిన 7950 కోట్లు రైతులకు ఋణమాఫీ పత్రాలు క్రింది ఇచ్చి చెల్లించాలని నిర్ణయించిందని, ఆ విధంగా జారీ చేసిన 38 జీఓను రద్దు చేయడం దారుణమని, రైతులను ఆదుకోడానికి చంద్రబాబు 15 వేల రూపాయలు ఇవ్వడానికి సన్నద్ధమై అందు 9 వేలు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 6 వేలు ఇవ్వాలని నిర్ణయించగా, అదేకాకుండా 10 వేలు కౌలు రైతులకు, 5 ఎకరాలు పైబడిన రైతులకు చెల్లించే చర్యలు తీసుకొందని, ప్రపంచం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే రాష్ట్ర ప్రభుత్వం అటువంటి ఆలోచనే చేయడంలేదని, అన్నదాత సుఖీభవ ఫతకాన్ని తీసేసారని, రైతులే రాష్ట్రానికి పట్టుకొమ్మలని, రైతు లేనిదే రాష్ట్రం లేదని అన్న నాయకులన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా 376 కోట్లు వేసిన తరువాత నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆరోపించారని లేని పక్షంలో ఆరోజే ఋణమాఫీ మొత్తం సొమ్ము రైతులకు వచ్చి ఉండేదని, ఆనాడు అడ్డుకోవడమేకాక రైతు ఋణమాఫీ జీఓ రద్దు చేసారని ఆయన దుయ్యబట్టారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నేనెందుకు నెరవేర్చాలని అనే నిరంకుశ ధోరణిలో జీఓను రద్దుచేయడం తగదన్నారు. ముఖ్యమంత్రులు మారుతుంటారని ప్రభుత్వాలు నిరంతరం కొనసాగుతాయని గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్సుమెంటు పథకాలు ప్రవేశ పెట్ట బకాయిలు చెల్లించకపోతే తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు చెల్లించారని గుర్తుచేసారు. అదేవిధంగా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఫీజు రియంబర్సుమెంటు బకాయిలు 3600 కోట్లు చెల్లించిందని, అదేవిధంగా గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించిందని, రైతు ఋణమాఫీ చెల్లించవలసిన బాధ్యత వైకాపా ప్రభుత్వంపై ఉందని, వెంటనే రైతులకు ఋణమాఫీ చెల్లించి రైతు పక్షపాతి అనిపించుకోవాలని, ఇదే ధోరణి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవలసినదిపోయి వారికి ఇవ్వవలసిన ఋణమాఫీని రద్దుచేయడం తగదన్నారు. రైతు భరోసా తెలుగుదేశం ప్రభుత్వం కంటే ఎక్కువ ఇస్తామని చెప్పి ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6 వేలు కలిపి 12500 ఇస్తామని చెబుతున్నారని, అదేవిధంగా టిడిపి ప్రభుత్వ హయాంలో 54 లక్షల మందికి ఋణమాఫీ చేస్తే రాష్ట్రంలో కోటి మంది రైతులు ఉంటే కేవలం 54 లక్షల మందికి మాత్రమే ఇస్తే ఎలా అన్న జగన్మోహనరెడ్డి నేడు రైతు భరోసా కేవలం 34 లక్షల మందికే ఇస్తానని చెబుతున్నారని మిగిలిన రైతులు ఏమైనారో ఆయనే చెప్పాలన్నారు. రైతు ఋణమాఫీని రద్దు చేస్తూ జారీ చేసిన జిఓను వెంటనే రద్దుచేయాలని ఆయన డిమాండు చేసారు. ఈ సమావేశంలో గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీను, ముత్యాల బాబ్జి, జక్కంపూడి వెంకట స్వామి, గుబ్బల మూర్తి, దాసరి ప్రసాద్, మేడపాటి కాసురెడ్డి, పడాల బుల్లి కొండారెడ్డి, సిద్దిరెడ్డి శ్రీను, సాధనాల శ్రీను, పోతుమూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం టుడే లోగో ఆవిష్కరణ




విశాఖపట్నం: నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, టీవీ టూరిజం అధినేత, దర్శకుడు అయిన ఆర్.మణిభూషణ్‌కుమార్ ప్రపంచ పర్యాటక దినోత్సవం 2019 వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే తొలిసారిగా టూరిజం సమాచారానికి సంబంధించిన టూల్ టిప్ న్యూస్ నందించే' టూరిజం టుడే యాప్‌ను త్వరలో విడుదల చేస్తున్నామని, పర్యాటక సమాచారానికి ఆ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని, పర్యాటకులకు సహాయకారిగా ఉండే లైవ్ టూరిజం వీడియో హెల్ప్ లైన్ తొలిసారిగా భారతదేశంలో ప్రారంబిస్తున్నామని...

గత 21 సంవత్సరాలుగా ఎన్నో వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రపంచ పర్యాటక మన్ననలు పొందామని, రాబోయే రోజుల్లో మరిన్ని పర్యాటక అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు.

# ప్రతిభా పురస్కారాలకు ఆరుగురు విద్యార్థులు



ప్రతిభా పురస్కారాలు సాధించిన కెజిబివి విద్యార్థినులు దాసరి రాణి, పి.పావని

రోలుగుంట : రోలుగుంట మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారి కిరణ్మయి తెలిపారు. గురు వారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుచ్చెంపేట జెడ్పీహైస్కూల్‌కు చెందిన జగిరెడ్డి విజయ్, పెదిరెడ్ల నిఖిత, దొండి భూమిక, కేజి బివికి చెందిన పావని దుర్గా, దాసరి రాణి, నిండుగొండ జెడ్పీహైస్కూల్‌కు చెందిన మేడిశెట్టి సాయి బాబులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారని ఆమె తెలిపారు.

# ప్రైవేటు స్కూల్లో నడుపుతున్న ప్రభుత్వ పాఠశాల

## తరగతి గదులు లేని, వసతి లేని, బురదమయంగా మారిన ఉన్నత పాఠశాల



నర్సీపట్నం : విద్యా వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం బొడ్డేపల్లి లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణంలో లో ప్రాథమిక పాఠశాల కూడా ఉంది . సుమారు 700 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు. అదనపు తరగతి గదులు కావాలని అడిగినందుకు పునాదలు వేసి ఫిల్ట్ భీమ్ మేరకు నిర్మాణాలు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారు. ప్రస్తుతం మూడు గదులలోనే ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏం చేయాలో తెలియని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసరావు పక్కనే ఉన్న ప్రైవేటు పాఠశాలను మరొక ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకొని నాలుగు వందల మంది పిల్లలను అక్కడ చదివిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాల ఆవరణ అంతా బురదమయంగాను, కాలు పెట్టలేని స్థితిలోను నిండిపోయి ఉంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థిని విద్యార్థులు విజయభాను ప్రతినిధికి తెలిపారు. విషయాన్ని డిప్యూటీ డీఈవో, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టరు, స్థానిక ఎమ్మెల్యే తో పాటు అందరి ద ృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రస్తుత వాతావరణం లో చాలా హీనస్థితిలో అక్కడ చదివవులు కొనసాగిస్తున్నారని చెప్పడంలో అనుమానం లేదు.

దసరా సెలవుల్లో నైనా పని ప్రారంభిస్తారని వారు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు .దీనిపై జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ద ృష్టిసారించాలని వారు కోరుతున్నారు.

# నేటి నుండి కంటి వైద్యుల సదస్సు

## వివిధ రాష్ట్రాల నుండి వెయ్యి మంది డాక్టర్లు రాక

## శస్త్ర చికిత్సలు ప్రత్యక్ష ప్రసారం




కాకినాడ : రాష్ట్ర ఆప్తమాలజీ( కంటి వైద్య) అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ రంగరాయ వైద్యకళాశాలలో ఐఫెస్ట్ పేరిట కంటి వైద్యుల సదస్సు శుక్రవారం నుండి 3రోజుల పాటు నిర్వహించడం జరుగుతందని ప్రముఖ కంటి వైద్యనిపుణులు డా.గోపాలరాజు వెల్లడించారు. స్ధానిక ఆర్ఎంసీ ఆడిటోరియంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం 5వపర్యాయం కాకినాడలో జరిగే సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి మంది కంటి వైద్యనిపుణులు హాజరవుతారని వెల్లడించారు. శస్త్ర చికిత్సలు ప్రత్యక్ష ప్రసారంతో పాటు భోధనా కార్యక్రమాలు,వైద్యశాస్త్ర పరిణామాలు నూతన సాంకేతికత,రోగ నివారణా పద్దతులు తదితర విషయాలపై ప్రత్యేక ఆహ్వానితులు ప్రసంగిస్తారని తెలిపారు. అప్తామాలజీ విభాగ వైద్యవిద్యార్ధులు,పీజీ, సర్జనులు,ప్రొఫెసర్లు, ప్రయివేటు ప్రాక్టీసునర్‌లకు ఈసదస్సు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.ఆయా నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటారని తెలిపారు. సుమారు 60 కంపెనీలవారు శస్త్ర చికిత్స పరికరాలు మందులను ఈసదస్సులు పరిచయం చేస్తారని వెల్లడించారు. సదస్సుకు ఆరోగ్యశాఖా మంత్రి, ఆళ్ళనాని,హోం మంత్రి సుచరిత, వ్యవసాయ శాఖా మంత్రి కన్నబాబు, స్ధానిక పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాధ్, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖరరెడ్డి,ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డా.కె.బాబ్జి ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఎం.రాఘవేంద్రరావు తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.సహ నిర్వాహకులు సంకురాత్రి ఫౌండేషన్ ఛైర్మన్ డా.సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సు కాకినాడలో నిర్వహించడం గర్వకారణమని అటువంటి సదస్సుల ద్వారా ఎన్నో నూతన అనుభవాలు తెలుసుకొనేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.మూర్తి, డా.భరణి కుమార్,,డా. విష్ణు వర్ధన్ రెడ్డి,డా.శివ కుమార్,డా.లక్ష్మోజీ నాయుడు,నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాధితులకు నూతన అపార్ట్‌మెంట్ నిర్మించి ఇవ్వాలి

## 30న కలెక్టరేట్ వద్ద 'భాధితులతో అఖిలపక్షం ధర్నా

## ఎం.ఎల్.సి ఐవి సారథ్యంలో అక్టోబర్ 2న సి.ఎం జగన్‌ను కలిసేందుకు నిర్ణయం



కాకినాడ: కాకినాడ నగరంలో కృంగిన భాస్కర ఎస్టేట్ అపార్ట్ మెంట్ నిర్వాసిత భాధితులతో స్థానిక కచేరిపేట సుందరయ్యభవనంలో అఖిలపక్ష సమావేశం జరిగింది.సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు అధ్యక్షతన సమావేశాన్ని సిపిఎం నగర కార్యదర్శి చింతపల్లి అజయ కుమార్ నిర్వహించారు.వివిధ రాజకీయపార్టీల ప్రజా సంఘాల అపార్ట్‌మెంట్ సమాఖ్యల ప్రతినిధులు పాల్గొని చర్చించారు. పిల్లర్ కృంగిందని లోకం కళ్ళుగప్పి యుద్ధ ప్రాతినదికన ఖాళీ చేయించడం నాణ్యతా ప్రమాణాలు లేవని ఆకస్మికంగా నివేదికలు రప్పించి మూడు రోజుల్లో భాస్కర అపార్ట్ మెంట్ కూల్చివేయడానికి రంగం సిద్ధం చేసిన తతంగం వెనుక పెద్ద ఎత్తున కుట్ర దాగివుందని అపార్ట్ మెంట్ నిర్వాసితులు ఆందోళన వెలిబుచ్చారు. అఖిలపక్షం ముందుకు రావడంతో చర్చలపేరిట మోళీచేయడా నికి యత్నిస్తున్నారని కారకు లైన బిల్డర్‌లను అరెస్ట్ చేయడం క్రిమినల్ కేసులతో న్యాయ స్థానానికి సరెండర్ చేయడం ద్వారా బాధితులకు న్యాయ పరిష్కారం చేసే ప్రక్రియలో మున్సిపల్ కమీషనర్,అధికారులు ప్రభుత్వపరంగా బాధ్యత తీసుకోకపోవడం వలన అనుమానాలు రేకెత్తుతున్నా యని వారు వాపోయారు. ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు సారథ్యంలోఅక్టోబర్ 2న కాకినాడ రూరల్ కరప పర్యటనలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిని కలిసేందుకు,దానికి ముందుగా కలెక్టరేట్ వద్ద 30వ తేదిన బాధిత కుటుంబాలతో ధర్నా చేపట్టేందుకు అఖిలపక్షం నిర్ణయించింది. ఎమ్మెల్యే, ఎంపి, మేయర్ జోక్యం వహించాలని సమావేశం కోరింది. బాధితులకు అదే స్థలంలో అపార్టుమెంటు నిర్మించి అప్పగించాలని లేదా స్థలంరేటు, నిర్మాణం రేటు, ప్రస్తుత మార్కెట్ ధరల కనుగుణంగా నిర్ణయించి పరిహారం అప్పగించాలని డిమాండ్ చేశారు. న్యాయం చేసే వరకు బాధితుల యాజమన్య హక్కులు కలిగి వున్న బిల్డింగ్ కూల్చరాదని తీర్మానించారు. కొందరిచేత సంతకాలు తీసుకుని వాటిని అపార్ట్‌మెంట్ కూల్చివేతకు పాల్పడేవిధంగా అంగీకారపత్రం తరహాలో దురాగతానికి పాల్పడేథోరణి వహించరాదని హితవు కోరారు. బ్యాంకు రుణాలు ఇ.ఎం.ఐ మున్నగు వాటి విషయంలో బ్యాంకు ఉన్నతా ధికారులు బాధితులపై ఒత్తిడి చేయకుండా సమస్య పరిష్కారం అయ్యేవరకు సడలింపు ఇవ్వాలని కోరారు. నగరంలో బహుళంతస్తుల అపార్టుమెంట్లు, రాజీవ్ గృహకల్పల కట్టడాలు పరిశీలించి వాటి నాణ్యతా ప్రమాణాలను సేకరించడం ద్వారా ప్రభుత్వం మున్సిపల్ కార్పోరేషన్ ఇక్కడి ఆస్తినష్టం ప్రాణనష్టం లేకుండా కాపాడాలని నగర ప్రజల ప్రయోజనాల రీత్యా అఖిల పక్షం సమావేశంలో రెండవ ప్రాధాన్యతా అంశంగా తీర్మానించింది. సమావేశంలో సి.పి.ఎం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు గదుల సాయిబాబా, సిఐటియు అధ్యక్షుడు పెద్దిశెట్టి రామకృష్ణారావు ,ఆర్.పి.ఐ నాయకుడు పిట్టా వరప్రసాద్, రైతుసంఘం నాయకుడు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, అయినాపురపు సూర్యనారాయణ, కె.జ్యోతి, నరసింహరావు, ఫణీంధ్ర, పలు అపార్ట్ మెంట్ సమాఖ్యల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో భాస్కర అపార్ట్ మెంట్ నిర్వాసితుల్లో 22 మంది బాధిత కుటుంబాలు పాల్గొన్నాయి.

# కొండప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలి

## -ములగాడ విఆర్ఓ వరలక్ష్మి

సింధియా: కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచర్యలు విరిగిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ములగాడ మండలం పారిశ్రామిక ప్రాంతంలోని నివాసం ఉంటున్న కొండప్రాంత వాసులు అప్రమత్తంగాఉండాలని విశాఖ అర్బన్ ములగాడ వీఆర్ఓ వరలక్ష్మి హెచ్చరించారు. గురువారం జీవీయంసీ 48వ వార్డులో కుండపోత వర్షం కారణంగా ప్రకాష్‌కాలనీలో ఓ ఇంటి గోడ కూలిందనే సమాచారం తెలుసుకున్న ములగాడ మండల రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలనానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వీఆర్ఓ వరలక్ష్మి మాట్లాడుతూ కుండపోత వర్షం కారణంగా ప్రమాదాలు జరగవచ్చునని, ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, స్థానికులు, కొండప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల వలన కొండ దిగువ ప్రాంతంలో నున్న వారికి మట్టి పెల్లలు, కొండచర్యలు విరిగిపడే అవకాశం ఉందని,



దీనివలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా పూరిగుడిసెలలో ఉన్నవారు జాగ్రత్తవహించాలని అన్నారు. వర్షాలవలన గోడలు నానిపోయి మీదపడే అవకాశం ఉందని అన్నారు. అంతే కాకుండా వరదనీరు ప్రవహించే గెడ్డల సమీపంలో ఉన్నటువంటి కుటుంబాలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎటువంటి ఇబ్బందులున్న తమ దృష్టికి తీసుకురావాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తగిన న్యాయం చేస్తామని అన్నారు. సందర్శించివారిలో ఆర్ఐ, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ పార్కులలోనికి ఉచిత ప్రవేశం

## విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు



విశాఖ సిటీ: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27 తేదీన శుక్రవారం విఎంఆర్డిఏ పరిధిలో నున్న పార్కులలోనికి సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పించబడునని విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. కైలాసగిరి, విఎంఆర్డిఏ (వుడా) పార్క్, డా.వై.ఎస్. ఆర్. సెంట్రల్ పార్క్, తొట్లకొండ లకు ఈ ఉచిత ప్రవేశం కల్పించబడునని , ఈ సదవకాశాన్ని సందర్శకులు వినియోగించుకోవాలని విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు తెలిపారు.

# ఆదిత్య ప్రొఫెసర్స్ విజయకృష్ణకు డాక్టరేట్



గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆర్.వి.విజయకృష్ణ., జవహర్ లాల్ నెహ్రు టెక్నికల్ యూనివర్సిటీ కాకినాడ నుండి, డాక్టర్ ఆఫ్.ఫిలాసఫీ(డాక్టరేట్) పొందినట్లు ఆదిత్యవిద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. ఆర్.వి. విజయకృష్ణ అనంతపురం జె.ఎన్.టి. యు.కు చెందిన ఉపకులపతి డా.ఎస్.శ్రీనివాస కుమార్ నేతృత్వంలో సమర్పించిన "డెవలప్మెంట్ అండ్ ఫెర్ఫార్మామెన్స్ ఎవాల్యూయేషన్ అఫ్ సాఫ్ట్ కంప్యూటింగ్ అప్రోచెస్ ఫర్ కలర్ టెక్చర్ సెగ్మెంటేషన్". అనే థీసిస్ సమర్పించినందుకు ంజె.ఎన్.టి.యు.కె నుండి ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందార న్నారు. వీరు మరింత మందికి మార్గదర్శ కంగా నిలవాలని,విద్యార్థులకు చక్కటి మార్గనిర్ధేశికత్వం చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, క్యాంపస్‌డైరెక్టర్ డా.ఎమ్. శ్రీనివాసరెడ్డి,ప్రిన్సిపాల్స్ డా.టి.కె.రామకృష్ణా రావు, డా.ఆదిరెడ్డి రమేష్,వైస్ ప్రిన్సిపాల్స్ డా.వి.శ్రీనివాసరావు, డా.ఎన్.రమాశ్రీ, ఏ.రామక ృష్ణ,వివిధ విభాగాది పతులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందులు తెలియజేసారు.

# మీ-సేవ ఉద్యోగుల నిరవధిక సమ్మె




కాకినాడ: గత16 సంవత్సరాలుగా ప్రభుత్వ పరంగా ప్రజలకు సేవలు అందిస్తున్న "మీ-సేవ "ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మీసేవా కేంద్రాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మీసేవ నిర్వాహకులు, ఉద్యోగులు విధులు బహిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రం కాకినాడ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా మీసేవ ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి నూర్ అహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదన్నారు.అర్బన్ ఈ సేవా కేంద్రాలను సచివాలయాలుగా చేస్తున్న మార్పుతో అక్కడి ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం రాలేదన్నారు.మీసేవ ఉద్యోగులు మరోదారి లేక రెండు రోజుల నిరవధిక సమ్మె చేపట్టామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేషు, జిల్లా లోని మీసేవా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాస్టర్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అండిబోయిన లక్ష్మికి 'బంగారు పతకం'

## - సత్కరించిన జిల్లా జడ్జి శివకుమార్

గాజువాక: ఛాంపియన్‌షిప్-2019 పోటీలలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో ప్రముఖ న్యాయవాది, అంతర్జాతీయ క్రీడాకారిణి అథ్లెటిక్ అండిబోయిన లక్ష్మి బంగారు పథకాన్ని దక్కించుకుంది. ఇటీవల స్టీల్‌ప్లాంట్ లో జరిగిన 6వ ఏపి స్టేట్ సబ్ జూనియర్స్, జూనియర్స్ సీనియర్స్ మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్ పవర్‌లిఫ్టింగ్ 60ప్లస్ పోటీలలో ఆమె పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి విజయం సాధించింది. ఈ సంధర్భంగా ఆమెను గురువారం 13వ అదనపు జిల్లా జడ్జి ఆర్.శివకుమార్ దంపతులు గోల్డ్‌మెడల్ విజేత అండిబోయిన లక్ష్మికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి అభినందించారు. గృహిణిగా ఉంటూ, ఒక ప్రక్కన్యాయవాది వృత్తిని కొనసాగిస్తూ, మరోప్రక్క క్రీడాకారిణిగా రాణించడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. మరిన్ని పథకాలను సాధించి, కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని శివకుమార్ అన్నారు. క్రీడాకారిణి అండిబోయిన లక్ష్మి మాట్లాడుతూ తనకు సత్కారం చేసిన జడ్జిదంపతులకు, క్రీడాకారిణిగా ప్రోత్స హిస్తున్న అభిమా నులకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబికా, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.






# ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ



కాకినాడ: ఓఎన్‌జీసీ సంస్థ ఆధ్వర్యం కాకినాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒఎన్‌జిసి ఆధ్వర్యంలో పక్వడా నిర్వహణలో వ్యాసరచన పర్యావరణ్ ప్రదూషన్ పోటీ నిర్వహించారు. ఈ వ్యాసరచనలో సుధీం సాగర్ (పథమ), సాయికుమార్ (ద్వితీయ),రాజ్ తరుణ్ (తృతీయ), బషీరుద్దీన్,జివివి.సత్యనారాయణ,మొహిద్దీన్ లు వరుసగా విజేతలు నిలిచారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఒ ఎన్ జి సి వారు కాలేజ్ బ్యాగులు బహుమతులుగా అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు జిఎస్ఆర్‌కృష్ణారావు, అధ్యాపకులు శివ ప్రసాద్, కె.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ బజార్‌లో పబ్లిక్ హాలీడే సేల్

కర్నూలు : భారతదేశ అగ్రగామి హైపర్ మార్కెట్ చెయిన్, ఫ్యూచర్ గ్రూప్ చే నిర్వహించబడే బిగ్ బజార్ మరోసారి మెగా - పబ్లిక్ హాలీడే సేల్ ను ప్రకటించింది. సెప్టెంబర్ 28 న ప్రారంభమయ్యే బిగ్ బజార్ పబ్లిక్ హాలీడే సేల్ అక్టోబర్ 2 వరకు కొనసాగనుంది. ఈ ఐదు రోజుల షాపింగ్ ఒక ఆనందదాయక అనుభూతిని అందించనుంది. ఈ షాపింగ్ కింద రూ.4,000 షాపింగ్ చేయండి. మరియు మీ ఫ్యూచర్ పే వాలెట్ లో రూ.800 పొందండి. అంతే కాదు, హెచ్ డిఎఫ్ సి క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులపై 5 శాతం మరియు పే టీఎం చెల్లింపులపై 8% అదనపు డిస్కౌంట్ పొందవచ్చు.

# బ్రాండిక్స్‌ను సందిర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరి ఉదయ లక్ష్మి



అచ్యుతాపురం : బ్రాండిక్స్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి ఉదయ లక్ష్మి( ఐఏఎస్) గురువారం సందర్శించారు. బ్రాండిక్స్ లో బ్రాండిక్స్ -1 , టి జె పరిశ్రమలలో ఉద్యోగులతో మాట్లాడి వారికి కలిపిస్తున్న సౌకర్యాలు చూసి సంత ృప్తి వ్యక్తం చేసినట్లు బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి తెలిపారు.కార్మికుల పిల్లల పై తీసు కుంటున్న జాగ్రత్తలను చూసి అభినందిచారన్నారు .ఆమె తో పాటు బాలకృష్ణ (డైరెక్టరు ఫ్యాక్టరీస్) ఉమామహేశ్వరరావు (డైరెక్టర్స్ బాయిలర్ ) తదితరులు ఉన్నారు.

# యోగాలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన



విశాఖపట్నం: జాతీయ స్థాయి యోగా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులను రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అభినందించారు. గురువారం సాయంత్రం తన కార్యాలయంలో విద్యార్థులు కె.రమ్య, పి.ప్రదీప్‌లను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.చంద్రకళ, యోగా శిక్షకులు ఏ.మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ విధ్వంసం తగదు సమతుల అభివృద్ధే అవసరం

## — పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి —

విశాఖపట్నం : పర్యావరణ విధ్వంస్వంతో కూడిన అభివృద్ధి అవసరం లేదని పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి అన్నారు. గురువార సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఇ క్లాస్‌రూమ్‌లో లీప్ క్లబ్ పర్యావరణ మార్పులపై నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతలో బాక్సైట్ తవ్వకాల వలన పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనం అవుతుందని, దీనిని నిలువరించడానికి చేసిన పోరాటాలను వివరించారు. హింస కు తావివ్వకుండా తమ నిరసనలను యువత చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల స్థాయి నుంచి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా వినియోగం చేయడం సరికాదన్నారు. విద్యార్థులు, విద్యావంతులు సైతం ప్లాస్టిక్‌ను విచక్షణా రహితంగా విగియోగించడంపై పునరాలోచన జరపాలన్నారు. ఎన్‌సిసి అధికారి డాక్టర్ ఎన్.ఎం యుగంధర్ మాట్లాడుతూ యువత మార్గదర్శకంగా నిలుస్తూ, పర్యావరణ సంరక్షణ దిశగా అడుగులు వేయాలని సూచించారు. లీప్ వ్యవస్థాపకుడు లగుడు ప్రశాంత్, ఏపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ టి.నర్సింగ రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు శాసన సభ్యురాలు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాస రావు సత్కరించారు.

# అక్టోబరు 2న గ్రామ సచివాలయాలు ప్రారంభం

**అక్టోబరు 4న ఆసరా**

**అక్టోబరు 10న కంటి వెలుగు**

**అక్టోబరు 15న వై.యస్.ఆర్. రైతు భరోసా**

**ఎంపిడిఓల సమావేశంలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్**

విశాఖపట్నం: అక్టోబరు 2వ తేదీన గ్రామ సచివాలయాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఎం.పి.డి.ఓ.లను ఆదేశించారు. గురువారం గ్రామ సచివాలయాలకు సంబంధించి ఏర్పాట్లపై ఎంపిడిఓల తో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 2వ తేదీ నాటికి గ్రామ సచివాలయా లకు పెయింటింగ్, ఫర్నీచర్, ఇంటర్నెట్, తదితర వాటిని ఏర్పాటు చేసుకొని ప్రారంభం నాటికి సిద్దంగా ఉండాలన్నారు. గ్రామ సచివాలయాల ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులను పిలవాలన్నారు. గ్రామ వాలంటీర్లు ఇప్పటికే పనిచేస్తున్నారని, గ్రామ సచివాలయాలు సిబ్బంది రానున్నట్లు చెప్పారు. ఎంపిడిఓలు రెవెన్యూకు సంబంధించిన సబ్జెక్టులు మినహా మిగిలిన అభివ ృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ద ృష్టి సారించాలన్నారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో పర్యటిస్తారని, మేజర్ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు ఉంటే తానే చెబుతానని, లేని సమయంలో రెగ్యులర్ కార్యక్రమాలు నిర్వహించు కోవాలని చెప్పారు. ఎంపిడిఓలు కమిట్ మెంట్ తో పనిచేయాలని, ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలం టీర్ ఉన్నారని, ఎంపిడిఓలు సంక్షేమ పథకాలకు అధ్యక్షులుగా ఉంటారని ఆయన వివరించారు. వచ్చే వారం నుండి తనతో పాటు జాయింట్ కలెక్టర్ గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. వారానికి రెండు రోజులు గ్రామాలను సందర్శించను న్నట్లు చెప్పారు. గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారంతో అవగాహన కలిగి ఉండాలన్నారు. 50 కుటుంబాలకు ఏమి అవసరమో తెలుసుకుని గ్రామాలపై పూర్తి పట్టు సాధించాలని పేర్కొన్నారు. గత జన్మభూమి కమిటీలో వచ్చిన విమర్శలు తిరిగి రాకుండా ఉండా లనే ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆయన తెలిపారు. వచ్చే నెల 15 నుండి 20 తేదీల మధ్యలో వర్క్ షాపు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఎంపిడిఓలు సరియైన గైడెన్స్ ఇవ్వాలన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు అక్కడే సమస్యలు పరిష్కారం జరగాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రాలకు రాకుండా అక్కడే పరిష్కారం జరగాలన్నారు. భీమిలి మండలంలో చేపలుప్పాడ, అన్నవరంలలో గ్రామ సచివాల యాలను జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జిల్లా మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అక్టోబరు 10వ తేదీన వై.యస్.ఆర్. కంటి వెలుగు ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో ఏ ఒక్కరూ కూడా తప్పిపోకుండా కంటి పరీక్షలు చేయించాలన్నారు. పరీక్ష అనంతరం అద్దాలు కూడా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను పిలవాలని పేర్కొన్నారు. అక్టోబరు 4న ఆసరా కార్యక్రమం, రైతు కూలీలు, భూమి ఉన్నవారికి, కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు అక్టోబరు 15న రైతు భరోసా, నవంబర్ లో వై.యస్.ఆర్. అమ్మఒడి కార్యక్రమాలను ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామ సచినాలయాలను విజయవంతంగా నడపాలని, అర్హులైన లబ్దిదారులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. గ్రామ సచివాలయాల్లో



ఫర్నీచర్, స్టేషనరీ, కంప్యూటర్లు, ఇంటర్ నెట్, తదితరమైనవి ఏర్పాటు చేయాలన్నారు. సచివాల యాలను ఎంత వేగంగా ఏర్పాటు చేశామో, అంతే వేగంగా పథకాలు విజయవంతంగా అందేలా చూడా లన్నారు. హైస్పీడ్ బ్రాడ్ బాండ్ గల భారత్ నెట్ రెండవ దశ అన్ని గ్రామాలకు ఇంటర్ నెట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. మండల స్థాయిలో దానికి ఓనర్ షిప్‌గా ఎంపిడిఓలు ఉండాలని చెప్పారు. ఉపాధిహామీ పథకాలను సీజన్ కుంబంధించిన పను లు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం మండలాల వారీగ ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి జాయింట్ కలెక్టర్-2 ఎం.వి.సూర్యకళ సమీక్షించారు. పరిశీలించిన దరఖాస్తులు కలెక్టర్ కు పంపాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి 30వ తేదీ నాటికి కలెక్టర్ కు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, జివియంసి కమీషనర్ డా.జి. స ృజన, జాయింట్ కలెక్టర్-2 ఎం.వి. సూర్యకళ, జిల్లా పరిషత్ సిఇఓ రమణమూర్తి, డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు, ఎపిఐఐసి ఉప కలెక్టర్ ఎస్.డి. అనిత, ఉప కలెక్టర్లు, జివియంసి యుసిడి పిడి శ్రీనివాసరావు, జివియంసి అధికారులు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న శ్రీచరణులు ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర సరస్వతి స్వామీజీలు



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నను శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మరియు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీలు ఇరువురు గురువారం దర్శించుకున్నారు.

సింహగిరికి చేరుకున్న వీరికి సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. వెంకటేశ్వరరావు మేళతాళములు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు, అధికారులు స్వామివారిని శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అంద జేశారు.

# పోర్టు కార్యకలాపాలపై సంతృప్తి

**రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు**



విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంతృప్తి నిచ్చాయని రాజ్యసభ సభ్యులు జివిఎల్. నరసింహారావు పేర్కొన్నారు. గురువారం విశాఖ పోర్టును నరసింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పివిజి. మాధవ్, విశాఖ మాజీ ఎంపీ హరిబాబు విశాఖపట్నం పోర్టు ట్రస్టు లో గురువారం సాదర స్వాగతం పలికారు. అనం తరం రాజ్యసభ సభ్యులు డిప్యూటీ ఛైర్మన్ తో కలిగి హార్బర్‌లో పర్యటించారు. పోర్టు ఎగుమ తులు, దిగుమతులు, పోర్టులో ఉన్న మౌలిక వసతులు వంటి అంశాలను డిప్యూటీ ఛైర్మన్ వివరించారు. అనంతరం డిప్యూటీ ఛైర్మన్ పిఎల్ . హరనాధ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోర్టులో జరుగుతున్న కార్య కలాపాలు, ఎగుమతులు, దిగు మతులు, వాణిజ్య పరమైన అంశాలు, మౌలిక వసతులు వంటి అంశాలను వివరించారు. పలు అంశాలపై రాజ్యసభ సభ్యులు డిప్యూటీ ఛైర్మన్‌ను అడిగి తెలుసు కున్నారు. పై అంశాలను డిప్యూటీ ఛైర్మన్ వివరించారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాల పట్ల రాజ్యసభ సభ్యులు నరసింహారావు సంతృప్తి వ్యక్తం చేశారు.



# యువతకు ఉద్యోగాల విప్లవం తీసుకురావడమే ముఖ్యమంత్రి లక్ష్యం

**— ఏపిఐఐసి ఛైర్మన్ ఆర్. కె. రోజా —**



తిరుపతి: రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రాన్ని పారిశ్రామిక అభివ ృద్ధి విప్లవంలా తీసుకొనివచ్చి, యువతకు ఉద్యోగాల విప్లవం సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, దీనికి నిదర్శనం నేడు 100 రోజుల్లో టి.సి.ఎల్. యూనిట్‌కు శంఖు స్థాపన చేయడమేనని ఏపిఐఐసి ఛైర్మన్ ఆర్. కె. రోజా అన్నారు. గురువారం ఉదయం ఏర్పేడు మండలం, విక ృతమాల వద్ద టి.సి.ఎల్. సంస్థ పరిశ్రమల స్థాపనకు భూమి పూజా కార్యక్రమంలో ఛైర్మన్, స్థానిక శాసన సభ్యులు బి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం పారిశ్రామిక అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని రోజా అన్నారు. విక ృతమాల వద్ద ప్రభుత్వం 139 ఎకరాలు టిసిఎల్ సంస్థ కు కేటాయించిందని, ప్రపంచం లోనే పేరొందిన సంస్థ చైనా దిగ్గజం టి. సి. ఎల్. అని తన వ్యాపారులను 160 దేశాల్లో సాగిస్తున్నదని అన్నారు.

## "నేషనల్ ఎనర్జీ లీడర్" గా
# ఆర్ఐఎన్ఎల్-విశాఖ స్టీల్‌ప్లాంట్




గాజువాక: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ), గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ చేత వరుసగా మూడు సంవత్సరాలు (2017, 2018, 2019) అద్భుతమైన శక్తి సామర్థ్య యూనిట్ అవార్డు గెలుసుకున్నందుకు ఆర్ఐఎన్ఎల్- విశాఖ స్టీల్‌ప్లాంట్ ను "నేషనల్ ఎనర్జీ లీడర్" గా ఎంపికైయ్యింది. ఇంధన నిర్వాహనలో స్థిరమైన పనితీరు, ఇంధన పరిరక్షణలో చేపట్టిన అద్భుతమైన ప్రయత్నాలు, నిర్దిష్ట శక్తి వినియోగం తగ్గింపు, సాంకేతిక పరిజ్ఞానాల అమలు(బిఎఫ్‌లోని పిసిఐ వంటివి) వంటి చర్యల కోసం జాతీయ శక్తి నాయకుడు, అధ్భుతమైన శక్తి సామర్థ్య యూనిట్ అవార్డును ఐఎన్ఎల్- విఎస్పీకి ప్రదానం చేసారు. హైదరాబాద్‌లో జరిగిన గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ 20వ జాతీయ ఎనర్జీమేనేజ్‌మెంట్ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జెన్‌కోఅండ్ ట్రాన్స్‌కో సి.ఎం.డి డి.ప్రభాకరరావు చేతుల మీదుగా విశాఖ స్టీల్‌ప్లాంట్ సంస్థ ప్రతినిధులు ఎస్.కె.నాయక్, కె.సుధాకర్, కె. బ్రహ్మేశ్వరరావులు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సంధర్భంగా సంస్థ సి.యం.డి పి.కె.రథ్ మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన ఉద్యోగులను అభినం దించారు.

స్టీల్ తయారీ ప్రక్రియలో కీలకమైన సాంకేతిక-ఆర్థిక కారకంగా ఇంధన వినియోగంలో అంతర్జాతీయ బెంచ్ మార్కులు సాధించడానికి శక్తిని తగ్గించడానికి అదనపు చర్యలు అమలు చేయాలని ప్రోత్సహించారు.

## భారీ వర్షం..
## వరదలో కొట్టుకుపోయిన ఆలయం



ఎస్.రాయవరం : ఉత్తరాంధ్రలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు,వంకలు ఏకమవుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో నదులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. విశాఖపట్నం జిల్లా ఎస్.రాయవరం మండలంలో వరద నీటిలో ఓ గుడి పునాదులతో సహా కొట్టుకుపోయింది. వరాన నది ఒడ్డును ఎన్నో ఏళ్ల క్రితం స్థానికులు నూకాలమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంత వరద నీరు వరాహ నదిలోకి వచ్చి చేరింది. నది గట్టు కోతకు గురికావడంతో నూకాలమ్మ ఆలయం నదిలో ఒరిగి పోయింది. కళ్ళ ముందు ఆలయం నది ప్రవహంలోకి వెళ్లడంతో ప్రజలు తల్లడిల్లిపోయారు.

## విక్రమ్‌ల్యాండర్ బాధకలిగించింది

అహ్మదాబాద్ : చంద్రయాన్- 2 ఆర్బిటార్ సమర్థవంతంగా పనిచేస్తోందని.. ఇప్పటికే ప్రయోగాలు ప్రారంభించిందని భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం చైర్మన్ కె.శివన్ అన్నారు. పేలోడ్ ఆపరేషన్లు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే విక్రమ్ ల్యాండర్ నుంచి మాత్రం సిగ్నల్స్ రాకపోవడం బాధించిందని.. ల్యాండర్ విఫలమవడానికి గల కారణాలను జాతీయ స్థాయి కమిటీ విశ్లేషిస్తుందని తెలిపారు.



## బాక్సైట్ తవ్వకాల రద్దు
# చారిత్రాత్మక నిర్ణయం

అమరావతి : గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బక్సైట్ తవ్వకాలను రద్దు చేశారని డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి పేర్కొన్నారు. గిరిజనులు పెట్టుకున్న నమ్మకాన్ని సీఎం జగన్ నిలబెట్టుకున్నారని ప్రశంసించారు.

గిరిజనులు పండుగ చేసుకునే రోజని అన్నారు. గతంలో చంద్రబాబు గిరిజనుల సంపదను దోచుకోవాలని చూశాడని, బాక్సైట్ కోసం బాబు గిరిజన ఎమ్మెల్యేలను సైతం కొనుగోలు చేశాడని మండిపడ్డారు. బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా గిరిజనులు పోరాడారని గుర్తు చేశారు. 2015 లో చంద్రబాబు ఇచ్చిన 97 జీవో కు వ్యతిరేకంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పోరాడారని, ఆ సమయంలోనే వైఎస్ జగన్ బాక్సైట్ అనుమతులు రద్దు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సీఎం అయిన నాలుగు నెలల్లోనే గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. ఇక గిరిజనులు సీఎం జగన్‌ను ఎప్పటికి మర్చిపోరని అన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com